RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

08 జూలై 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:34

## త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్

### ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటండి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ వనమే మనం..మనమే వనం అని పెద్దలు చెప్పారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది. ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

సోమవారం నాడు జరిగిన వనమహోత్సవం 2025 ప్రారంభోత్సవ సభలో అయన మాట్లాడారు.

అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధాని పిలుపునిచ్చారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కను నాటండి. ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటండి. మీ పిల్లల్లాగే వాటిని సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు.

మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించాం. ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు. ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశాం. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడాను మహిళా సంఘాల్లో చేరండని పిలుపునిచ్చారు.



ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు రుణాలు అందించాం . అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నాం . త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోంది. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమెల్యే సీట్లు ఇచ్చేబాధ్యత నేను తీసుకుంటానని అన్నారు.

## ఖేలో ఇండియా గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి

### క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి

### ఒలింపిక్స్‌లో రెండు గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి..

### క్రీడాకారులకు రైలు ప్రయాణ ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించండి

### కేంద్ర క్రీడల శాఖ మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



ఢిల్లీ: ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర మంత్రి మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఇవెంట్లు తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

**రతన్ రంజన్ మీద బేగంబజార్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీత రావు** వార్తా 2 లో

**సీనియర్ జర్నలిస్ట్ దత్తురెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం** వార్తా 2 లో

## చెక్కుల పంపిణీ చేసిన రాజాసింగ్ మొగలి సునీత రావు





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణా ప్రభుత్వం దేవాదాయ ధర్మదాయ శాఖ దేవాలయంలకు ఆర్థిక సహకారం అందించాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గంలోని దేవాలయాలకు కమీటీ నిర్వహకులకు గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గం శాసన సభ్యులు టీ.రాజాసింగ్ ,కాంగ్రెస్ పార్టీ మహిళాఅధ్యక్షురాలు కంటెస్టెడ్ ఎమ్మెల్యే నియోజక వర్గ ఇంఛార్జ్ సునితారావ్ కార్పోరేటర్లు రాఖేష్ జైస్వాల్ డా॥ సురేఖఓం ప్రకాష్ చెక్కుల పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో గోషామహల్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ యాదవ్ ,ఎస్.ధన్‌రాజ్, దాసరి రాజ్‌కుమార్ ,సాయిబాబా

## ఎన్నికల హామీలు అమలు చేయకుండా ప్రజలను బీజేపీ భయపెడుతోంది: ఖర్గే



రాయ్‌పుర్, జూలై 7 బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వదిలేసిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ప్రజలను, కాంగ్రెస్? నాయకులను భయపెట్టడానికే బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజలు తమ భూమి, అడవి, నీరును కాపాడుకోవాలంటే ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్‌లో నిర్వహించిన 'జై జవాన్- జై కిసాన్ జై సంవిధాన్?' సభలో మాట్లాడినా రు బీజేపీపై విమర్శలు వర్షం కురిపించారు.మోదీ ప్రభుత్వంలో పేదలు దోపిడీకి గురువుతున్నారు. ప్రధాని మోదీకి విదేశాలు చుట్టేసే సమయం ఉంది. కానీ, 2023 నుంచి మణిపుర్‌ను సందర్శించే సమయం లేదు. ఈడీ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోంది. వాటి ద్వారానే ప్రతిపక్ష నేతలను భయపెట్టే ప్రయత్నం చేస్తోంది. కానీ, మేం ఎప్పటికీ భయపడం. మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్? సహా చత్తీస్?గఢ్?లోని కాంగ్రెస్? నాయకులను దర్యాప్తు సంస్థలను ఉపయోగించి వేధింపులకు గురి చేస్తున్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి నాయకులను కూడా నేషనల్ హెరాల్డ్ కేసులో ఇరికించేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్‌ను బీజేపీ అప్రతిష్టపాలు చేయడానికే ప్రయత్నిస్తోంది' అని అన్నారు.

ఎన్నికల హామీలు గెలిచాక మర్చిపోతారు బీజేపీ ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇస్తుందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా మరిచిపోతుందని అన్నారు. 'అందరినీ బెదిరించడం బీజేపీ నాయకులకు అలవాటు. భయపడకుండా ఉండగలిగితేనే మీరు బతుకుతారు. మనం జలం, జంగల్, జమీన్?ను కాపాడుకోవాలంటే మనం ఐక్యంగా పోరాడాలి. అదానీ, అంబానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తలు ఛత్తీస్?గఢ్?కు వచ్చి భూములు ఆక్రమించుకుంటున్నారు. గనుల కోసం అడవుల్లోని లక్షలాది చెట్లను నరికివేస్తున్నారు. ప్రధాని మోదీ మన గిరిజన సోదరుల జీవితాలను నాశనం చేస్తున్నారు' అని విమర్శించారు.

కేంద్ర హోంమంత్రి అమిత్? షా ఛత్తీస్?గఢ్?కు ఎందుకు మళ్లీ మళ్లీ వస్తున్నారు? ఇది మీ అత్తమామల ఊరా? అంటూ ప్రశ్నించారు. 'ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా మోదీ, అమిత్? షానే అనుసరిస్తారు. వాళ్లు లేవమంటే లేస్తారు. కూర్చోమంటే కూర్చుంటారు ఇది ఛత్తీస్?గఢ్? ఆత్మ గౌరవానికే పెద్ద అవమానం. రాష్ట్రంలోని బొగ్గు, ఇతర ఖనిజ నిక్షేపాలను దోచుకోవడానికి చాలా మంది పారిశ్రామికవేత్తలు వస్తున్నారు. వాళ్లకు ఇక్కడి ప్రజల మీద ఎలాంటి శ్రద్ధ లేదు. ప్రజల గురించి ఆందోళన చెందడం లేదు. మోదీ, అమిత్ షా ఈ పారిశ్రామిక వేత్తలకు మద్దతు ఇస్తున్నారు. ఖనిజాలను తనిఖీ చేయడం కోసమే

## గాయత్రి ఆసుపత్రి సీజ్

భువనగిరి గాయత్రి ఆసుపత్రి పై ఎస్వోటీ పోలీసులు దాడి చేసారు. అర్ధరాత్రి డాక్టర్ శివ కుమార్ ఇద్దరు మహిళలకు అబార్షన్ చేపారు. గాయాత్రి ఆసుపత్రి అబార్షన్లకు అడ్డాగా మారింది పలు పిర్యాదులందఆయి. దాంతో పోలీసులు దాడులు జరిపారు. డాక్టర్ శివకుమార్ 2022లో ఆలేర్ లో బాలికకు అబార్షన్ చేసి రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. దాంతో అప్పట్లో స్వాతి ఆసుపత్రి ని వైద్యాధికారులు సీజ్ చేసారు. ఆ తరువాత పేరు మార్చి గాయత్రి ఆసుపత్రిగా రన్ చేస్తున్నారు. అబార్షన్ కు 50,000 తీసుకొని వైద్యం అందిస్తున్నారు డాక్టర్ శివకుమార్ . గాయత్రి హాస్పిటల్ ఏర్పాటు చేశాక ఎన్ని అబార్షన్లు చేశాడంటూ రికార్డ్స్ భువనగిరి ఎస్ఓటి పోలీసులు పరిశీలించారు. డాక్టర్ శివకుమార్ను భువనగిరి పోలీసులకు హ్యాండోవర్ చేసారు.

ప్రజాబలం

08 జూలై 2025 మంగళవారం

# అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా -మధ్యవర్తిగా ఇండో -పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా- భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే. ఇది మరోసారి ఆర్ఎస్ఎస్ ప్రేరేపించిన మోడీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు (%ఝితీనెవ్ ×అఎఖు%) అడ్డంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోడీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేడుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్‌వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, వైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి 'ఓపెన్ అప్ ఇండియా' అనేది 'స్టార్టప్ ఇండియా' చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన ఆధారంగా మోడీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎర్రతివాచి పరచడానికి సిద్ధమవుతోంది. 2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలిపశువులు అయ్యేది రైతాంగమే. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జిపి -(జెనిటికల్లి మాడిఫైడ్ -జన్యుపరంగా మార్పిడి చేయబడింది- ఉదాహరణకు బిటి విత్తనాలు-) విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా -భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని)కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు. దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని( అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని-) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది. సారాంశంగా చెప్పాలంటే మోడీ పాలనకు ఉన్న అమెరికా సామ్రాజ్యవాద విధేయతే ఈ ట్రంప్ విధానాలకు లొంగిపోవడంలో ప్రతిబింబిస్తుంది.

# సీనియర్ జర్నలిస్ట్ దత్తురెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

దత్తు రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనైన మంత్రి

దత్తురెడ్డి కుటుంబానికి రూ. 4 లక్షల ఆర్థిక సహాయం..

దత్తు రెడ్డి భార్యకు ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని హామీ





కామారెడ్డి జిల్లా,పిట్లంప్రజాబలం ప్రతినిధి:సీనియర్ జర్నలిస్ట్ జీడిపల్లి దత్తురెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసానిచ్చారు. ఆయన కుటుంబానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం మద్దెల చెర్వు గ్రామానికి చెందిన దత్తురెడ్డి (37) ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆయన స్వగ్రామం అయిన మద్దెలచెర్వు గ్రామానికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెళ్లి దత్తురెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న దత్తురెడ్డి భార్య, తల్లిని ఓదార్చారు. ఆయన భార్య ప్రియాంకకు ఔట్ సోర్సింగ్ ద్వారా ఇద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రూ. 4 లక్షల ఆర్థిక సహాయం అందించారు. జర్నలిస్టు దత్తు రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని మంత్రి భావోద్వేగానికి లోనయ్యారు.

మంత్రి వెంట ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీ కాంత రావు,సంజీవ్ రెడ్డి,నల్గొండ సీనియర్ జర్నలిస్టులు,తదితరులు ఉన్నారు.

## రతన్ రంజన్ మీద బేగంబజార్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు



గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి: సోమవారంనాడు తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగలి సునీతా రావు బేగంబజార్ పోలీస్ స్టేషన్లో రతన్ రంజన్ బిజెపి సంబంధించిన వ్యక్తి ఉన్నారో ఆయన మీద, రాహుల్ గాంధీ పై చేసిన ట్విట్టర్లో పోస్ట్ మీద కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కంప్లైంట్ ఏంటంటే రతన్ రంజన్ మహిళలు వాడే శానిటరీ పాడ్ మీద రాహుల్ గాంధీ చిత్రాన్ని మార్ఫింగ్ చేసి ట్విట్టర్లో పోస్ట్ చేయడం జరిగింది. అది చాలా అభ్యంతరకరమైన విషయం. మహిళలు ఎవరు కూడా ఊరుకునే విషయం కాదు కాబట్టి ఎఫ్.ఐ.ఆర్ ఆయన మీద పెట్టాల్సిన అవసరం ఉంది కాబట్టి సునీత రావు కంప్లైంట్ పెట్టడం జరిగింది. మహిళల మీద ఇంతటి అసభ్యకరమైన పోస్ట్ పెడుతుంటే బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు అలాగే ప్రగల్భాలు పలికే బీజేపీ మహిళా నాయకురాళ్లు ఎక్కడ అని ప్రశ్నించడం జరిగింది.

ఇది చాలా దురదృష్టకరం మహిళల మార్ఫింగ్ కి సంబంధించిన విషయం.. మహిళలను ఇంత నీచంగా అవమానించే బిజెపి నాయకులను ప్రజలు గమనించాలి, తగిన గుణపాఠం చెప్పాలి, వాళ్లకు బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని సునీత రావు చెప్పడం జరిగింది.

ఇటువంటి పోస్ట్ చేసిన వారి మీద కఠినమైన శిక్ష విధించాలని తద్వారా ఇతరులకి ఇలాంటివి ఊహకి కూడా వస్తే భయపడే విధంగా చర్యలు ఉండాలని చెప్పి కోరడం జరిగింది..

దానికి బేగంబజార్ ఎస్ హెచ్ ఓ సానుకూలంగా స్పందించి ఎఫ్ఐఆర్ చేయడం జరిగింది.అని మొగలి సునీత రావుతెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తెలియజేశారు.





కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:సోమవారంనాడు కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ ను క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో సందర్శించారు. నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించి, యోగా మరియు జిమ్నాస్టిక్స్ హాళ్లను సందర్శించారు

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఎండీ సోని బాల దేవి ఎమ్మెల్యేలు విజయ రమణ రావు మేడిపల్లి సత్యం , సంజయ్ కుమార్ కరీంనగర్ కలెక్టర్ పామేల సత్పతి , స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి రవీందర్ డా. రవితేజ,ఇంజనీర్ అశోక్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ భాష

డివైఎస్ఓ నరేందర్ సుడా చైర్మన్ నరేందర్ మరియు పలువురు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వడం న్యాయబద్ధమైనదే

### వర్షం కురుస్తున్న దీక్షలు కొనసాగింపు

జర్నలిస్టులు ఇండ్లు ఇండ్ల స్థలాలు కోరడం న్యాయబద్ధమైన కోరికను ప్రభుత్వ పాలకులు నెరవేర్చాలని జిల్లా వాల్మీకి సంఘం నాయకులు భోగ్యం రామచందర్ కె.వి.ఆర్ గ్రూప్ నాయకులు విజయ్ కుమార్ తెలిపారుసోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం నిర్వహిస్తున్న దీక్షలు 13 వ రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షలో టిడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా అధ్యక్షులు రామచంద్రం కొల్లాపూర్ తాలూకా కన్వీనర్ జలక మద్దిలేటి జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్ సీనియర్ జర్నలిస్టులు బచ్చలకూర కురుమయ్య కారంగి గోవిందు భాను ప్రకాష్ రామకృష్ణ జల్లాపూర్ సురేందర్ రాము దీక్షలు చేపట్టారు అనంతరం ఆర్డీవో బన్సీలాలకు కొల్లాపూర్ నియోజక వర్గం పట్టణ జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు జిల్లా వాల్మీకి నాయకులు భోగ్యం రామచందర్ విజయ్ కుమార్ కురుమయ్యలు దీక్షలకు మద్దతు ప్రకటించి ,

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు పట్టుదలతో 13 రోజులుగా దీక్షలు కొనసాగిస్తున్నారు వర్షం కురిసిన కూడా పట్టు విడవకుండా దీక్షలు చేపడుతున్నారన్నారు కార్మికులు రైతులు నాయకులు ప్రభుత్వ అధికారులు విరు దీక్షలను ప్రభుత్వ సమాచారాలను ప్రభుత్వ పథకాలను సమస్త ప్రజానీకానికి తెలిపే విధంగా వార్తలు రాస్తున్నారు కొల్లాపూర్ లో గత 40 ఏళ్ల నుండి విలేకర్లే రోడ్లపైకి వచ్చి దీక్షలు చేపట్టడం నేను మొదటిసారిగా చూస్తున్నాను అన్నారు వీరికి న్యాయం చేయలేని ప్రజా నాయకులు ప్రభుత్వాలు సాధారణ ప్రజలను

ఏం పట్టించుకుంటాయని వారు తెలిపారు ,వీరి దీక్షలు ముందు ముందు ఉధృతం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు వీరి సమస్యలను పరిష్కరించేందుకు సానుకూలంగా ముందుకు రావాలని సమస్యను పరిష్కరించాలని వారు తెలిపారు

# ఇండోసోల్ వద్దు

నెల్లూరు, జూలై 7, కందుకూరు, సింగరాయకొండ సమీపంలోని కరేడు గ్రామం మండుతోంది. సారవంతమైన భూములు ఒక కంపెనీకి కట్టబెడతామంటే ఊరుకోబోమంటూ అక్కడి రైతులు రోడ్డెక్కారు. బంగారం పండే తమ భూములను వదిలి తామెక్కడకి పోవాలనేది వారి ప్రశ్న. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆక్కడి ప్రజలు ఇటీవల హైవే దిగ్బంధం చేయడంతో విషయం వెలుగులోనికి వచ్చింది. అక్కడి రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ఃజఅ పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆరోపిస్తున్నారు"కరేడు" గ్రామం ఉమ్మడి నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. పలువురు ఎనలిస్టులు, గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం గత వైసీపీ హయాంలో ఇండిసోల్ అనే కంపెనీ కోసం పీవీ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి 5000 ఎకరాల భూమిని రామాయపట్నం పోర్టు సమీపంలో కేటాయించింది. అది జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుల కంపెనీ అని ప్రజలకు రైతులకు అన్యాయం చేసి భూమిని అప్పజెబుతున్నారు అంటూ వామపక్షాలు, ప్రజలు ఆరోపించారు. 2024 ఎన్నికల ముందు ఆ భూ కేటాయింపులను మరింత పెంచారు. యువగళం పాదయాత్రలో భాగంగా పర్యటనకు వచ్చిన లోకేష్ ఆ సంస్థ జగన్ సన్నిహితులదే అని విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆ భూసేకరణ ఆపేస్తారని అనుకున్నామని కానీ ఆలా జరగలేదు అని గ్రామస్తులు అంటున్నారు. రామాయపట్నం సమీపంలో జగన్ ప్రభుత్వం కేటాయించిన భూముల్ని బీపీసీయెల్ రిఫైనరీ కోసం వెనక్కి తీసుకున్నారు. దానికి బదులు 'కరేడు' గ్రామం దగ్గర 8000 ఎకరాలపైగా భూమిని ఇండో సోల్ కంపెనీకి కేటాయించడం వివాదాస్పదమైందని అంటున్నారు వామపక్షాల నేతలు. "అప్పుడు జగన్, ఇప్పుడు కూటమి కేటాయించిన భూములు అత్యంత విలువైనవని చెబుతున్నారు రైతులు. "రెండేసి పంటలు పండించే భూమి. కాస్త లోతుగా తవ్వితే చాలు నీరు పడే సారవంతమైన భూములు. ప్రైవేటు కంపెనీకి కేటాయించడం ఏంటి. ఇదే ప్రాంతంలో ఎన్నో అప్‌ల్యాండ్ లేదా డ్రైల్యాండ్‌ను పరిశ్రమకు కేటాయించాలి. తమ భూముల్ని మాత్రం వదిలేయాలి" అని కరేడు గ్రామస్తుడు వెంకటేశ్వర్లు అంటున్నారు. కరేడు గ్రామానికి చెందిన భూములు వదిలేయాలని నేషనల్ హైవేని దిగ్బంధించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ అధికారులు వచ్చి వారికి నచ్చజెప్పి తాత్కాలికంగా ఆందోళన అదుపు చేయగలిగారు. ప్రస్తుతానికి గ్రామ సభలు ఏర్పాటు చేసి అక్కడ రైతులు ప్రజలతో సంప్రదింపులు జరుపుతున్నారు. "ఈ భూ కేటాయింపు వల్ల అటు ఇటుగా పదివేల మందికిపైగానే ప్రభావితం అవుతారు. ముందస్తుగా 4వేల ఎకరాల సేకరణకు రాత్రికి రాత్రి నోటిఫికేషన్ ఇచ్చారు" అని ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇలా రాత్రికి రాత్రే నోటిఫికేషన్ ఇవ్వడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ భూ సేకరణపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తమ ఆందోళనను ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆందోళన ప్రభావం కందుకూరు నియోజకవర్గంతోపాటు కొండేపి,కావలి లాంటి కీలక నియోజకవర్గాలపైనా పడే అవకాశం ఉందని ఎనలిస్టులు అంటున్నారు.అప్పట్లో భూకేటాయింపులు చేసిన వైసిపిగానీ, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతున్న కూటమిగాని ఈ వివాదంపై నోరుమెదకపోవడం ఏంటని వైఎస్ షర్మిల, రామచంద్ర యాదవ్ లాంటి రాజకీయవేత్తలు విమర్శలు చేస్తున్నారు.

# 25 ఏళ్ల తర్వాత తీరనున్న కల

కాకినాడ, జూలై 7, కోనసీమ వాసులకు గుడ్ న్యూస్. అప్పుడెప్పుడో 2000లో ప్రారంభమైన ప్రాజెక్టు ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. కోర్టు కేసులు ఇతర సమస్యలతో మూలనపడిన రైల్వే ప్రాజెక్టు ఇప్పుడు వేగంగా సాగుతందని ప్రజలు భావిస్తున్నారు.

కోనసీమ రైల్వేలైన్ నిర్మాణానికి 2000లో శంకుస్థాపన చేశారు. కాకినాడ నుంచి కోటిపల్లి, అమలాపురం, రాజోలు, సిద్ధాంతం మీదుగా నర్సాపురం వరకు ఈ కోస్తా రైల్వే లైన్ నిర్మించాలని అప్పట్లో ప్రభుత్వం భావించింది. తొలి అలైన్‌మెంట్ 2001లో వచ్చింది. కాకినాడ నుంచి కోటిపల్లి వరకు పనులు కూడా మొదలయ్యాయి. వివిధ కారణాలతో అక్కడి నుంచి ప్రాజెక్టు ముందుకు కదల్లేదు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ కావడంతో ప్రక్రియ ముందుకు సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రైల్వేలైన్ భూసేకరణ, రీ అలైన్‌మెంట్ సర్వేల విషయంలో చాలా మంది రైతులు కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో తక్కువ పరిహారం ఇచ్చారని మరింత కావాలంటూ కోర్టుల్లో పిటిషన్లు వేశారు. పరిహారంలో జరిగిన అన్యాయాన్ని సరి చేయాలని పాతికేళ్లుగా పోరాడుతున్నారు. దీంతో పనులపై ఇన్ని రోజులు కోర్టులు స్టే విధించాయి. ఇన్ని రోజులు విచారణ తర్వాత కోర్టులు ఆ స్టేలను ఎత్తివేస్తూ బుధవారం నిర్ణయం తీసుకుంది. దీంతో పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పోయింది. 102.507 కిలోమీటర్ల పొడవుతో రైల్వేలైన్ నిర్మించాలని ప్లాన్ చేశారు. ఇందులో కాకినాడ నుంచి కోటిపల్లి వరకు అంటే దాదాపు 45కిలోమీటర్ల నిర్మాణం పూర్తి అయింది. ఇంకా యాభై కిలోమీటర్లకు పైగా లైన్ నిర్మించాల్సి ఉంది. కోటిపల్లి నుంచి నర్సాపురం ఉన్న భూసేకరణ సమస్యతో పనులకు ఆటంకం ఏర్పడింది. కోటిపల్లి నుంచి భట్నవిల్లి వరకు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయింది. అక్కడి నుంచి నర్సాపురం వరకు చేపట్టాల్సిన భూసేకరణే ఈ ప్రాజెక్టుకు అడ్డంకిగా మారింది. ఏదోలా చేసి పనులు పూర్తి చేయాలని 2016 నుంచి జరుగుతున్న ప్రయత్నాలు సఫలం కాలేదు. పదేళ్లుగా గోదావరి మూడు నదీపాయలపై పిల్లర్ల పనులు పూర్తి చేశారు. మిగతా పనులకు టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. కానీ పనుల్లో మాత్రం వేగం కనిపించలేదు. వైసీపీ ప్రభుత్వం ఈ రైల్వేలైన్ కోసం కావాల్సిన భూసేకరణకు చర్యలు చేపట్టింది. 2024 ఫిబ్రవరిలో 50 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేసింది. అమలాపురం, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలలో భూసర్వే కూడా చేపట్టారు. కానీ పనుల్లో పురోగతి కనిపించలేదు. కోర్టు కేసులతోపాటు అలైన్‌మెంట్‌లో వచ్చిన సమస్యలు కూడా పనులు జాప్యానికి కారణంగా చెప్పవచ్చు. 216 బైపాస్ నిర్మాణం కారణంగా రైల్వే ట్రాక్‌కు ఆనుకొని రోడ్డు వెళ్తోంది. దీని వల్ల రైల్వేట్రాక్ నిర్మాణం సరికాదని నిపుణులు అభిప్రాయపడ్డారు. రోడ్డు దిగిన వెంటనే ట్రాక్ దాటాల్సి ఉందని ఇది భవిష్యత్‌లో ప్రమాదాలకు కారణమవుతుందని కూడా తెలిపారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని అంచనా వేశారు. ఈ సమస్యలు గుర్తించి అలైన్మెంట్ మార్చారు.

బైపాస్ స్టార్ట్ కాక మందే రైల్వేలైన్ వెళ్లేలా ప్లాన్ చేశారు. దీని ప్రకారం భట్నవిల్లి, కామనగరువు, చిందాదగరువు, రోళ్లపాలెం, ఇమ్మిడివరప్పాడు, పేరూరుపేట మీదుగా బోడసకుర్రు రైల్వేలైన్ నిర్మాణం చేపట్టారు. ఈ ప్లాన్ ప్రకారం రెండు చోట్ల మాత్రమే 216 జాతీయ రహదారి మీదుగా రైల్వేలైన్ వెళ్తుంది.

ఇప్పుడు కొత్త అలైన్మెంట్‌కు ఆమోదం, కోర్టు కేసులో ఎత్తివేయడంతో అధికారులు పనులు వేగం పెంచారు. భూసేకరణ ప్రక్రియ వేగం పెంచారు. ఈ సేకరణ పూర్తి అయితే పెండింగ్ పనులు పూర్తి కావడానికి ఎంతో సమయం పట్టదని అధికారులు అంటున్నారు.

# రేషన్ పంపిణీలో కొత్త టెక్నాలజీ

విశాఖపట్టణం, జూలై 7ఒకప్పుడు రేషన్ ఎలా తీసుకునే వాళ్లం, రేషన్ షాప్‌కు వెళ్లి మన దగ్గర ఉన్నరేషన్ కార్డుతో మ్యాన్‌వల్‌గా రాయించుకొని రేషన్ తీసుకునేవాళ్లాం. ఆ తర్వాత అందుబాటులోకి వచ్చిన ఈ పాస్ యంత్రాల ద్వారా ఫింగర్ ప్రింట్ లేదా, ఐరిస్ స్కాన్ ద్వారా ఇప్పుడు రేషన్ తీసుకుంటున్నాం. అయితే ఈ యంత్రాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గమనించిన ప్రభుత్వం రేషన్ సేకరణ విధానాన్ని మరింత సులబతరం చేసేందుకు కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే ఫేస్ అథంటికేషన్?. దీని ద్వారా మనం ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఒక్క ఫోటో దిగితే చాలు రేషన్ పొందవచ్చు. ప్రస్తుతం ఈ కొత్త టెక్నాలజీని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం విజయవంతంగా అమలు చేస్తోంది.పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కింద అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేయడానికి రాష్ట్రంలోని డిజిటల్ టెక్నాలజీ, గవర్నెన్స్ విభాగాన్ని ఈ నెల 1 తేదీ నుంచి ఆధార్ ఆధారిత ఫేస్ అథంటికేషన్? వ్యవస్థను ప్రారంభించింది. ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా రేషన్ దుకాణాల్లో వినియోగదారుల ఫేస్‌ను స్కాన్ చేసి వారికి రేషన్ సరుకులను అధికారులు అందజుస్తున్నారు. ఈ ఫేస్ అథంటికేషన్? వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తున్న దేశంలో మొదటి రాష్ట్రంగా ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్? నిలిచింది.అయితే హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఇప్పటి వరకు అన్ని రాష్ట్రాల్లో లాగా ఈ పాస్ యంత్రం ద్వారానే రేషన్ పంపిణీ ప్రక్రియ కొనసాగేది. కానీ ఈ యంత్రాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ప్రజలు గంటల తరబడి రేషన్ షాప్‌ల వద్దే వేచి చూసే పరిస్థితి వచ్చింది. దీంతో పౌరసరఫరాల శాఖకు ప్రజలు నుంచి ఫిర్యాదులు రావడం పెరిగాయి. ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈ సమస్యపై దృష్టిపెట్టిన ప్రభుత్వం.. వాటిని అదిగమించేందుకు ఈ ఫేస్ అథంటికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది.ఈ కొత్త టెక్నాలజీని మొదటగా బిలాస్‌పూర్‌లో ప్రభుత్వం ట్రయల్‌రన్ నిర్వహించింది. అది సక్సెస్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లాల జిల్లా ఫుడ్ కంట్రోలర్లకు ఈ కొత్త టెక్నాలజీని అములు చేయాలని ఆదేశాలను జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక రేషన్ దుకాణాలలో ఈ టెక్నాలజీని వినియోగించే రేషన్ డీలర్స్ ప్రజలకు రేషన్ పంపిణీ చేస్తున్నారుఈ ఫేస్ అథంటికేషన్ కూడా సేమ్ మన బయోమెట్రిక్ లానే పనిచేస్తుంది. ఈ పాస్ యంత్రంలో మన ఫింగర్ ప్రింట్ నమోదు చేసిన వెంటనే ఎలాగైతే మన వివరాలు వస్తాయో.. ఈ ఫేస్ అథంటికేషన్‌లో కూడా.. ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా మన ముఖాన్ని స్కాన్ చేసిన వెంటనే, ఈ పాప్ యంత్రంలో వినియోగదారుల రేషన్ కార్డులో నమోదు అయి ఉన్న కుటుంబసభ్యులందరి పూర్తి వివరాలు వస్తాయి. అందులో మన పేరుపై క్లిక్ చేసి రేషన్‌ను మనం పొందవచ్చు. అయితే ఇందుకు రేషన్‌కార్డుకు కచ్చితంగా మన ఆధార్ లింక్ చేసి ఉండాలి.ఈ కొత్త టెక్నాలజీపై ప్రిన్సిపల్ అడ్వైజర్ గోకుల్ బుటెల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈపాస్ యంత్రం ద్వారా బయోమెట్రిక్ మ్యాచింగ్ వైఫల్య సమస్యలు ఎదుర్కొన్నామని.. వాటిని అదిగమించేందుకే ఈ ఫేస్ అథంటిఫికేషన్ వ్యవస్థను తీసుకొచ్చినట్టు తెలిపారు. రేషన్ డీలర్ స్మార్ట్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసిన కెమెరాతో ముఖాన్ని స్కాన్ చేసి లబ్ధిదారుడిని గుర్తించవచ్చని ఆయన తెలిపారు. ఇందుకు కోసం సురక్షితమైన మొబైల్ అప్లికేషన్‌ను వినియోగిస్తున్నామని.. ఇది నెట్‌వర్క్ కనెక్టివిటీ లేదా బయోమెట్రిక్ హార్డ్‌వేర్‌పై ఆధారపడదని ఆయన తెలిపారు.

# కేరళలో నిఫా వైరస్

తిరువనంతపురం, జూలై 7,కేరళలో నిపా వైరస్ కలకలం రేపుతోంది. వేగంగా విస్తరిస్తున్న ఈ వైరస్ కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాలలో కరోనా నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. క్వారంటైన్ జోన్లు, మాస్కులు అనివార్యం అయ్యాయి. నిఫా వైరస్ విజృంభణతో కేరళ గజగజలాడుతోంది. మలప్పురం జిల్లా చెట్టియారంగడిలో నిపా వైరస్ కారణంగా 18 ఏళ్ల బాలిక మరణించింది. నిపా కాంటాక్ట్ అనుమానితుల జాబితాలో 345 మంది ఉన్నారని కేరళ ఆరోగ్య శాఖ ప్రకటించింది.మలప్పురం పాలక్కాడ్ కోజికోడ్ లలో హై అలర్ట్ ప్రకటించారు. పాలక్కాడ్ అయితే నిఫా వైరస్ వ్యాప్తి డేంజర్ బెల్స్ మోగిస్తోంది. నిపా వైరస్ సోకిన వ్యక్తి కాంటాక్ట్ అయిన 58 మందిని గుర్తించినట్లు అధికారులు ప్రకటించారు. వ్యాధి సోకిన వ్యక్తి ఇంటికి మూడు కిలోమీటర్ల దూరంలో వార్డులను జిల్లా కలెక్టర్ కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించారు. ఈ ప్రాంతాల్లో కఠినమైన ఆంక్షలు విధించారు. బహిరంగ సభలను నిషేధించారు.

# పవన్ మీద తొలుగుతున్న భ్రమలు

ఏలూరు, జూలై 7, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇంకా 2024 ఎన్నికల తరహాలోనే ఆలోచిస్తున్నారు. వైసీపీ పై విమర్శలు చేయడం మాని తమ ప్రభుత్వం ఏం చేయనుందో చెబితే బాగుంటుంది. మళ్లీ వైసీపీని అధికారంలోకి రానివ్వనంటూ శపథాలు చేసినంత మాత్రాన ఈసారి సాధ్యం కాకపోవచ్చు. 2024 ఎన్నికలకు,2029 ఎన్నికలకు చాలా తేడా ఉంటుంది. అప్పుడంటే పవన్ కల్యాణ్ ను అధికారంలో అప్పటి వరకూ ఎవరూ చూడలేదు. పవన్ కల్యాణ్ కు అధికారం ఇస్తే తమకు మంచిజరుగుతుందని భావించారు. అంతేకాదు కూటమి ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే శక్తి జనసేనానికి ఉందని నమ్మి ప్రజలు ఓటేశారు కానీ ఏడాదికే విషయం అర్థమయిపోయిందని జనసేన పార్టీ నేతలే అంటున్నారు. తాము మొన్నటి ఎన్నికల్లో పార్టీకోసం కష్టపడి జెండాను మోసి త్యాగాలు చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోకపోయినా అడిగే నాధుడే లేని వాపోతున్నారు. అనేక మంది జనసేన నాయకుల్లో ఇదే అభిప్రాయం ఉంది. ప్రశ్నించే తత్వాన్ని పవన్ కోల్పోయారని, కేవలం రాజీ పడుతూ తన పదవి కోసమే ఉన్నారన్న కామెంట్స్ ఆ పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. తాము గత ఎన్నికల్లో ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోయినా తమను ఆదుకునే వారు కూడా లేరని అంటున్నారు. కోవూరు నియోజకవర్గం జనసేన నేత ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా ప్రస్తావించాలి. తాము అడుక్కుతింటున్నాపట్టించుకోరా? అని పవన్ కల్యాణ్ ను ప్రశ్నించారంటే పరిస్థితికి అద్దం పడుతుంది లీడర్లలోనూ... ఇది కేవలం జనసేన నేతలు మాత్రమే కాదు. క్యాడర్ లోనూ, కాపు సామాజికవర్గంలోనూ ఇదే అభిప్రాయం ఉంది. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత తమను పూర్తిగా పక్కన పెట్టేశారని బహిరంగంగానే చెబుతున్నారు. నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు తమను పట్టించుకోవడం లేదని గోడు వెళ్లబోసుకుంటున్నా పట్టించుకునే వారు లేరని వారు ఆవేదన చెందుతున్నారు. కేవలం తన మంత్రిత్వ శాఖ విషయంపై చూసుకుంటూ పార్టీని పూర్తిగా వదిలేస్తే వచ్చే ఎన్నికల్లో జెండాను పట్టుకుని ఎవరు తిరుగుతారని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికలు జరిగి ఏడాది కాకముందే జనసేన క్యాడర్ లోనూ, నేతల్లోనూ, కాపు సామాజికవర్గంలోనూ పవన్ పై ఉన్న భ్రమలు తొలగిపోయాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి.. ఇక జనంలో కూడా పవన్ కల్యాణ్ ఈ ఏడాది కాలంలోనే పలుచన అయ్యారని చెప్పక తప్పదు.

ఎన్నికల ప్రచార సభల్లో ఊగిపోయిన పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే తలూపడం మినహా మరేమీ చేయలేకపోతున్నారన్న బలమైన అభిప్రాయం ప్రజల్లో ఉందన్నది అనేక సర్వేల్లో వెల్లడవుతున్న వాస్తవాలు. ప్రభుత్వంలో ఉంటూ అధికార పక్షాన్ని నిలదీయమని చెప్పడం లేదు కానీ కనీసం ముఖ్యమైన సమస్యల విషయంలో చంద్రబాబు నాయుడు వద్ద ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయకుండా వైసీపీని మళ్లీ అధికారంలోకి రానివ్వనంటూ శపథాలు చేసినంత మాత్రాన సరిపోదని సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముందుగా తమ పాలనపై సమీక్ష చేసుకుని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో భాగస్వామి కావాలని కోరుతున్నారు

# మూడు జిల్లాల్లో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం...

కర్నూలు, జూలై 7, ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీలో ఆధిపత్య పోరు నడుస్తుంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పార్టీ అధినేతగా పార్టీని 2029 ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి తేవాలని భావిస్తుంటే నేతలు మాత్రం విభేదాలతో వెనక్కు లాగుతున్నట్లు కనిపిస్తుంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు గ్రూపులతో కొట్లాడుకు కుంటున్నారు. బాహాబాహీకి దిగుతున్నారు. ఇది ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమయితే దానిని సర్దుబాటు చేయవచ్చు. కానీ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. చంద్రబాబు నాయుడు, లోకేశ్ మాటలను కూడా బేఖాతరు చేస్తూ కొందరు నేతలు వ్యవహరిస్తున్న తీరు పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. ఇలాగే కొనసాగితే 2029 ఎన్నికల్లో గెలుపు సంగతి పక్కన పెడితే ఎన్నిసీట్లు వస్తాయన్నది కష్టమేనని టీడీపీ సోషల్ మీడియాలోనే కామెంట్స్ వినపడుతున్నాయి. నంద్యాల జిల్లాలో డిష్యూం.. డిష్యూం... నంద్యాల జిల్లాలో పరిస్థితి తీసుకుంటే అక్కడ పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరికి, ఎమ్మెల్యేలకు పొసగడం లేదు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి సమాచారం లేకుండా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఆ నియోజకవర్గానికి రావడంతో బుడ్డా అనుచరులను ఆమెను అడ్డుకున్నారు. మరొక వైపు ఏరాసు ప్రతాప్ రెడ్డి ఇంటిపై కూడా దాడికి దిగారు. తాము సమాచారం ఇచ్చినా బుడ్డా రాజశేఖర్ రెడ్డి కార్యక్రమానికి హాజరు కాలేదని బైరెడ్డి అనుచరులు చెబుతున్నప్పటికీ ఈ గ్యాప్ మరింత పెరిగేదిగానే ఉంది. కేవలం బుడ్డాతో మాత్రమే కాదు.. బైరెడ్డి శబరికి మిగిలిన ఎమ్మెల్యేలతో కూడా సఖ్యత లేదని తెలుసుకున్న అధినాయకత్వం ఆమెను అమరావతికి పిలిపించింది. మహానాడును కడప జిల్లాలో పెట్టి పదికి పది పదిస్థానాలను కైవసం చేసుకోవాలని చంద్రబాబు పిలుపు నిస్తే పులివెందుల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ ఇన్ ఛార్జి బీటెక్ రవి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇద్దరి మధ్య అధికారులు, కార్యకర్తలు నలిగిపోతున్నారు. మరొక వైపు కడప నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవి రెడ్డికి, పట్టణ పార్టీ అధ్యక్షుడికి మధ్య విభేదాలు తలెత్తాయి. ఇక ప్రొద్దుటూరులోనూ అంతే. కమలాపురం నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి. ఇక అనంతపురం పట్టణ నియోజకవర్గంలో టీడీపీ ద్వితీయ శ్రేణి నేతను హత్యకు ప్లాన్ ఎమ్మెల్యే అనుచరులు ప్లాన్ చేశారన్న ఆరోపణలతో కొంత పార్టీ ఇబ్బంది పడింది. ఇక కల్యాణదుర్గం నియోజకవర్గంలో స్టాంపుల కుంభకోణంలో అమిలినేని సురేంద్ర బాబుపై ఆరోపణలు రావడం వెనక టీడీపీ నేత ఉన్నం హనుమంతరాయ చౌదరి కుమారుడు ఉన్నం మారుతి ఉన్నారన్న విషయం తేలింది. చిత్తూరు జిల్లాలోనూ ఇదే పరిస్థితులు నెలకొన్నాయి. చిత్తూరు జిల్లాలో కూడా అనేక నియోజకవర్గాల్లో నేతలకు, ద్వితీయ శ్రేణి నేతలకు మధ్య పొసగడం లేదు. గ్యాప్ ఎంతగా పెరిగిందంటే గత నాలుగు రోజులుగా జరుగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో ఎవరూ పాల్గొనకపోవడం దీనికి అద్దం పడుతుందని అంటున్నారు. మొత్తం మీద తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సీరియస్ గా తీసుకుంటే తప్ప ఈ విభేదాలు పరిష్కారం అయ్యే సూచనలు కనిపించడం లేదు.

# కొబ్బరి రైతులకు పండుగ...

అమలాపురం, జూలై 7,ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి రైతులకు ఇది నిజంగా పండుగ సమయం! చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కొబ్బరికి రికార్డు స్థాయి ధర లభించింది. వెయ్యి కొబ్బరి కాయల ధర ఏకంగా రూ.22 వేలు పలకడంతో రైతులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో దిగుబడి తగ్గడంతో ఆంధ్రా కొబ్బరికి డిమాండ్ పెరిగింది.

ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ధరలు రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం ఇస్తున్నాయి. పండించిన పంటకు మద్దతు ధర లభిస్తే.. అన్నదాతల కళ్లలో ఆనందం నిలుస్తుంది. వారు అన్ని రోజుల పడ్డ కష్టాన్ని మర్చిపోతారు. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి రైతుల పరిస్థితి కూడా ఇలానే ఉంది. చరిత్రలోనే తొలిసారి రికార్డు స్థాయిలో ధర పలికింది. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక జాతీయ మార్కెట్‌లో ఆంధ్రా కొబ్బరి రికార్డుల మీద రికార్డులు క్రియేట్ చేస్తుంది. కొబ్బరి చరిత్రలో తొలిసారి వెయ్యి కొబ్బరి కాయల ధర ఏకంగా 22 వేల రూపాయలు పలికింది. ఆవివరాలు..ఈఏడాది ఆంధ్రా మినహా మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో అనగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళలలో కొబ్బరి కాయల దిగుబడి భారీగ తగ్గిపోయింది. ఇది కాస్త ఆంధ్రా కొబ్బరి రైతులకు కలిసి వచ్చింది. పంట దిగుబడి సరిగా లేకపోవడం చేత... కొబ్బరి చరిత్రలో తొలిసారి అంబాజీపేట మార్కెట్‌లో వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.22 వేలు పలికింది. లంక గ్రామాల్లో అయితే వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.23 వేల వరకూ పలుకుతోందని రైతులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే కొబ్బరి సాగుతుంది. రెండు జిల్లాల్లో కలిపి సుమారు 1.8 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతుండగా.. ఒక్క కోనసీమ జిల్లాలోనే 1.10 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగు చేస్తున్నారు రైతులు. ఇక గత సంవత్సరం నుంచి కొబ్బరి ధర రూ.10 వేలకు తగ్గడం లేదు. పచ్చికాయ, నిల్వ కాయ ధరలు ఇలానే స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇక గతేడాది మే నెలలో ఒకానొక సందర్భంలో వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.12 వేల వరకూ పలికింది. ఇక ఈ ఏడాదిమే చివరి వారంలో రూ.16 వేలకు చేరింది.ఈ నెల అనగా జూన్ మొదటి వారంలో వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.17,500 నుంచి రూ.18,500 వరకూ పెరిగింది. ఈ ధరలు ఇలానే పెరుగుతూ వస్తూ.. శనివారం నాడు ఏకంగా రూ.22 వేలు పలికింది. రానున్న వారం రోజుల్లో కొబ్బరి ధర మరింత పెరిగే అవకాశం ఉంది అంటున్నారు. ఇక దక్షిణాది రాష్ట్రాల్లో కొబ్బరి దిగుబడి భారీ స్థాయిలో పడిపోయింది. ఇక కేరళలో కొబ్బరి దిగుబడి మరింత పతనమైంయింది.

దీంతో మార్కెట్‌లో కొబ్బరికి భారీ ఎత్తున్న డిమాండ్ ఉండటతో.. మంచి ధర పలుకుతుంది.పోయిన సంవత్సరం నుంచి రైతుల వద్ద కానీ, వ్యాపారుల వద్ద కానీ కొబ్బరి నిల్వ ఉండటం లేదు. వచ్చిన పంట వచ్చినట్లే అమ్ముడవుతుంది. ఇక ప్రస్తుతం కొబ్బరి ధరలు ఆశాజనకంగా ఉండటంతో వారం రోజుల వ్యవధిలోనే ఎగుమతి అవుతోంది. ధరల పెరుగుదలకు ఇది కూడా ఓ కారణం అంటున్నారు. ఇక ఏపీ నుంచి హర్యానా, బిహార్, యూపీ, గుజరాత్, మహారాష్ట్రలకు పచ్చికాయ అధికంగా ఎగుమతి అవుతోంది. పెరిగిన ధర కొబ్బరి రైతుల్లో సంతోషం నింపింది.

# విశాకు 150 ఐటీ కంపెనీలు

విశాఖపట్టణం, జూలై 7, ఐటీ పరిశ్రమ అభివృద్ధితో విశాఖ దశ మారిపోయేల కనిస్తుంది. దిగ్గజ ఐటీ కంపెనీలన్నీ విశాఖ వైపు చూస్తున్నాయి. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీ.. స్టార్టప్ కంపెనీలే కాకుండా ప్రపంచ మేటి కంపెనీలను కూడా ఆకర్శిస్తుంది. క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్న వేళ.. విశాఖలో ఐటీ పరిశ్రమను అభివృద్ధి చేస్తే అనుబంధంగా ఎన్నో పరిశ్రమలు ఏర్పడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. విశాఖలో ఇప్పటికే ఇన్‌ఫోసిస్, టెక్ మహింద్రా, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ లాంటి 150 బడా కంపెనీలు రాబోతున్నాయి. దీంతో చాలామంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏపీఐసీసీ నిర్వహణలో భూములు కేటాయించింది. మరో ఆరు నెలల్లో 15 కంపెనీలు విశాఖలో ఏర్పడే అవకాశం ఉంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్, క్లౌడ్ డేటా సెంటర్‌కు మధురవాడ సమీపంలో 80 ఎకరాలు కేటాయించింది ప్రభుత్వం. గూగుల్ డేటా సెంటర్‌తో పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. దీంతోపాటు ఏఐ,క్లౌడ్ సర్టిఫికేషన్ మెంటార్ షిప్, కొత్త కంపెనీలు ఏర్పాటు చేసే యువతకు శిక్షణ ఇచ్చే అవకాశం ఏర్పడుతుంది. విశాఖకు ఐటీ కంపెనీలు రావడంపై యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబై లాంటి నగరాలకు వెళ్లకుండా.. సొంత ప్లేస్‌లో ఉద్యోగాలు చేసుకోవచ్చు అంటున్నారు. పని ఒత్తిడి తగ్గించుకునేందుకు కూడా విశాఖలోని ప్రదేశాలు ఆహ్లాదాన్నిస్తాయని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు కలెక్టర్ హరేందిరా ప్రసాద్. రానున్న మూడేళ్లలో విశాఖ ఐటీ హబ్‌గా మారుతుందన్నారు. ఐటీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఏపీలో క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తే.. విశాఖ దశ మారుతుంది అంటున్నారు సింబయాసిస్ ఐటీ కంపెనీ సీఈఓ నరేష్. ప్రభుత్వం ఐటీ పాలసీ తీసుకొచ్చి ముందు చూపుతో వ్యవహరించిందన్నారు

# విజయ్... విజయం సాధించేనా

చెన్నై, జూలై 7, (న్యూస్ పల్స్) రాజకీయాలు, సినిమా ఇండస్ట్రీకి చాలా దగ్గరి సంబంధం ఉంటుంది. ఏ ఇండస్ట్రీలో అయినా ఒక వెలుగు వెలిగినవారు రాజకీయ రంగ ప్రవేశం చేసి.. తెరపైనే కాకుండా నిజజీవితంలోనూ చక్రం తిప్పిన వాళ్లు ఉన్నారు. ఎంజీఆర్, ఎన్టీఆర్, కరుణానిధి, జయలలిత రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు. అదే సమయంలో చిరంజీవి, రజినీకాంత్, కమల్ హాసన్ వంటి వాళ్లు.. రాజకీయాల్లో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. ఇక జనసేన పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్.. టీడీపీ, బీజేపీ కూటమిలో ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా కొనసాగుతున్నారు. ఇప్పుడు తమిళనాట కొత్త పార్టీ పెట్టిన దళపతి విజయ్.. వచ్చే ఏడాది ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. తమిళనాడు రాజకీయాలు మొదటి నుంచి సినిమా గ్లామర్‌తో ముడిపడి ఉంటాయి. సిల్వర్ స్క్రీన్‌పై మెప్పించినవారే.. పాలనలోనూ ప్రజల మన్ననలు పొందినవారు ఉన్నారు. అప్పుడెప్పుడో వచ్చిన ఎంజీఆర్ నుంచి మొదలుపెడితే జయలలిత వరకు.. కరుణానిధి నుంచి కమల్ హాసన్, రజినీకాంత్ వరకు అంతా వెండితెరపై మెప్పించి.. రాజకీయాల్లోకి అడుగుపెట్టినవారే. అయితే వీరిలో అందరూ సక్సెస్ కాకపోయినా కొందరు సీఎం కుర్చీపై కూర్చొని చక్రం తిప్పినవారే. ఇప్పుడు తమిళ రాజకీయాల్లో అడుగుపెట్టిన దళపతి విజయ్ .. పార్టీని పెట్టి వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించుకున్నాడు. తెలుగులో కూడా అప్పట్లో ఎన్టీఆర్ దగ్గరి నుంచి ఇప్పటి పవన్ కళ్యాణ్ వరకు.. పార్టీలను స్థాపించినవాళ్లే. మధ్యలో మెగాస్టార్ చిరంజీవి పార్టీని పెట్టినా.. సీఎం కుర్చీపై కూర్చోకుండానే పార్టీని విలీనం చేశారు. సూపర్ హిట్ అనుకున్న సినిమా బాక్సాఫీస్ వద్ద బద్ధలైనట్లు.. ఎన్నో ఆశయాలు, ఆకాంక్షలతో పార్టీలు పెట్టినా.. అవి ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఒంటరిగా ఎన్నికలకు వెళ్తానంటున్న దళపతి విజయ్.. ప్లాన్ ఏ మేరకు సక్సెస్ అవుతుంది తమిళగ వెట్రి కళగం-టీవీకే పార్టీని స్థాపించిన స్టార్ హీరో, దళపతి విజయ్.. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సత్తాచాటేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తమ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థి విజయ్ అని ఇప్పటికే టీవీకే ప్రకటించింది. ఇక తమిళనాడు రాజకీయాల్లో సినిమా హీరోలు పార్టీలు పెట్టడం, ఎన్నికల్లో పోటీ చేయడం కొత్తేమీ కాదు. మరోవైపు.. ప్రస్తుత పరిస్థితుల్లో తమిళనాడులో ఉన్న పార్టీలన్నీ ఏదో ఒక పార్టీతో కలిసి పొత్తు పెట్టుకుని పోటీ చేస్తుండగా.. దళపతి విజయ్ మాత్రం.. టీవీకే ఒంటరిగానే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతుందని సంచలన ప్రకటన చేయడంతో తమిళ రాజకీయాలు హీటెక్కాయి.

రాజకీయాల్లోకి వస్తా అని జాప్యం చేయకుండా.. ప్రకటించిన తర్వాత వేగంగా అందుకు ప్లాన్లు సిద్ధం చేసుకున్నారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికలకు ముందే పార్టీని పెట్టిన విజయ్.. తమ టార్గెట్ 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే అనే పక్కా క్లారిటీతో ముందుకెళ్తున్నారు. ఇక ముఖ్యమంత్రి అభ్యర్థిగా తానే ఉంటానని స్పష్టం చేయడంతో ఫ్యాన్స్‌లో మరింత జోష్ నెలకొంది. ఇక విజయ్‌కి మరీ ముఖ్యంగా యూత్ ఫాలోయింగ్ ఎక్కువ. విజయ్‌కి యువతలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బలమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఇదే దళపతికి అతి పెద్ద దళం. మరోవైపు.. తన సినిమాల్లో తరచుగా అవినీతి, సామాజిక అసమానతలు వంటి అంశాలపై విజయ్ దృష్టి సారించాడు. దీంతో సాధారణ ప్రజలకు చేరువయ్యే అవకాశం లభించింది. పార్టీ స్థాపించిన తర్వాత.. విజయ్ తన అభిమాన సంఘాలను రాజకీయ పార్టీ యూనిట్లుగా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీని బలహీనమైన సంస్థాగత నిర్మాణంతో కాకుండా.. ముందుగానే బలంగా పార్టీని నిర్మించుకునే ప్రయత్నంలో మునిగిపోయారు. తమిళ రాజకీయాల్లో ఒంటరిగా పోరాటం చేస్తానని ప్రకటించిన విజయ్ దళపతికి అన్ని వైపుల నుంచి గట్టిపోటీ నెలకొననుంది. అటు అధికార డీఎంకేతోపాటు.. అన్నాడీఎంకేతో కూడా టీవీకేకు ప్రత్యర్థిగా ఉంది. సుదీర్ఘ కాలంగా తమిళనాడు రాజకీయాల్లో కేవలం డీఎంకే, అన్నాడీఎంకేల మధ్యే ద్విముఖ పోరు ఉంది. ఈ రెండు పార్టీలకు మాత్రమే క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాలు.. దీర్ఘకాలిక రాజకీయ చరిత్ర, నిధులు ఉన్నాయి. వీటిని ఎదుర్కోవడం దళపతి విజయ్‌కి అతి పెద్ద సవాల్. ఇక తమిళనాడు రాజకీయాలు కేవలం సినీ గ్లామర్‌తోనే గట్టెక్కలేవు అనే



విషయాన్ని ఇప్పటికే రజినీకాంత్, కమల్ హాసన్ లాంటి వారి అనుభవాలు చెబుతున్నాయి. ప్రజల సమస్యలను ఎంతవరకు విజయ్ అర్థం చేసుకుంటాడు.. వాటికి ఎంత సమర్థవంతమైన పరిష్కారాలు చూపుతాడు అనేది తమిళులను నమ్మించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రత్యక్ష రాజకీయ అనుభవం లేకపోవడం విజయ్‌కు ఒక పెద్ద ఎదురుదెబ్బ. పార్టీ సైద్ధాంతిక వైఖరి, విధానాలపై విజయ్ ఎంత స్పష్టత ఇస్తాడు అనేది కూడా కీలకం కానుంది. సినీ నటుడిగా తిరుగులేని స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ఎంజీఆర్.. డీఎంకే పార్టీ నుంచి బయటకొచ్చి అన్నాడీఎంకే ( పార్టీని స్థాపించారు. పేద ప్రజల హృదయాలను గెలుచుకుని.. మూడుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తన తుదిశ్వాస వరకు అసెంబ్లీలో మెజారిటీని నిలబెట్టుకున్నారు. ఎంజీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు తోడు.. ఆయనకు ఉన్న సినిమా ఇమేజ్ ఆయనను సీఎం కుర్చీలో కూర్చోబెట్టింది. ఎంజీఆర్‌ను ఒక దేవుడిలా ఆరాధించిన తమిళ తంబీలు.. ఆయన చనిపోయిన తర్వాత కూడా అన్నాడీఎంకే వెంటనే ఉన్నారు. ఎంజీఆర్ శిష్యురాలిగా, సినీ హీరోయిన్‌గా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జయలలిత.. పురట్చి తలైవిగా ప్రజల మన్ననలు పొందారు. ఎంజీఆర్ మరణం తర్వాత అన్నాడీఎంకేను సమర్థవంతంగా నడిపి.. ఆరుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన జయలలిత.. తమిళ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఎన్నో ఆటంకాలు, అవరోధాలు, కేసులు, అవమానాలు ఎదురైనా.. ధైర్యంగా నిలిచిన పురట్చి తలైవి.. తాను మరణించే వరకు కూడా తిరుగులేని నాయకురాలిగా కొనసాగారు. డీఎంకే అధినేతగా, రచయితగా, సినీ రంగంతో బలమైన సంబంధాలు కలిగి ఉన్న కరుణానిధి.. ఐదుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తన వాక్చాతుర్యం, రచనా నైపుణ్యంతో కరుణానిధి తమిళ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. తాను మరణించేవరకు కూడా తమిళ రాజకీయాల్లో చక్రం తిప్పారు. కరుణానిధి తర్వాత ఆయన కుమారుడు ఎంకే స్టాలిన్ ప్రస్తుతం సీఎంగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే ఎంకే స్టాలిన్ కుమారుడు, సినీ హీరో ఉదయనిధి స్టాలిన్ కూడా రాజకీయాల్లోకి అరంగేట్రం చేసి.. ప్రస్తుతం తమిళనాడు డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. తమిళ రాజకీయాల్లోకి వచ్చి కొత్తగా పార్టీని పెట్టి.. అంతగా సక్సెస్ కాని హీరోలు కూడా ఉన్నారు. రజినీకాంత్, కమల్ హాసన్, కెప్టెన్ విజయ్‌కాంత్ లాంటి వాళ్లు సినీ గ్లామర్ నుంచి రాజకీయాల్లోకి వచ్చినా.. దాన్ని అందిపుచ్చుకోలేకపోయారు. రజినీకాంత్, కమల్ హాసన్‌లకు తమిళ ప్రజల్లో అపారమైన ఫ్యాన్ బేస్ ఉన్నప్పటికీ.. రాజకీయాల్లో వారు ఆశించిన విజయం సాధించలేకపోయారు. దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డీఎండీకే) అనే పార్టీని స్థాపించిన కెప్టెన్ విజయ్‌కాంత్.. రాజకీయాల్లో కెప్టెన్‌గా నిలవలేకపోయారు. అనారోగ్య కారణాలతో 2023లో కెప్టెన్ మరణంతో ఆ పార్టీకి పెద్ద దిక్కులేకుండా పోయింది. గత కొన్ని దశాబ్దాలుగా రాజకీయాల్లోకి వస్తారని అభిమానులను ఉత్సాహంలో ఉంచిన రజినీకాంత్.. 2020 డిసెంబర్‌లో తాను పార్టీ పెట్టి రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. అయితే అనారోగ్య కారణాలు, ఆధ్యాత్మికత పేరుతో కేవలం నెల రోజుల్లోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని రాజకీయాల్లోకి రావడం లేదని చెప్పడం.. తలైవా అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. రాజకీయాలకు సంబంధించి రజినీకాంత్ క్లారిటీగా లేకపోవడం, ఆయన ఆలస్యంగా నిర్ణయం తీసుకోవడం, పార్టీ విధివిధానాలపై స్పష్టత లేకపోవడం, చివరి నిమిషంలో వెనకడుగు వేయడం వంటివి రజినీకాంత్‌కు ప్రతికూలంగా మారాయి. రజినీకాంత్ కంటే ముందుగానే తమిళ రాజకీయాల్లోకి కమల్ హాసన్ అడుగుపెట్టారు. 2018లో మక్కల్ నీది మయ్యం పేరుతో ఒక పార్టీని స్థాపించారు. 2019 లోక్‌సభ ఎన్నికలు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కమల్ హాసన్ పార్టీ పోటీ చేసి.. ఎక్కడా కనీసం ప్రభావం చూపలేకపోయింది. చివరికి కమల్ హాసన్ కూడా ఓటమి పాలు కావడం ఎంఎన్ఎమ్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. విశ్వనటుడుగా కమల్ హాసన్‌కు వ్యక్తిగతంగా మంచి ఇమేజ్ ఉన్నప్పటికీ.. పార్టీకి బలమైన సంస్థాగత నిర్మాణం లేకపోవడం, స్పష్టమైన రాజకీయ సిద్ధాంతం ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడం, సినీ గ్లామర్‌ను ఓట్లుగా మలుచుకోవడంలో విఫలం కావడం వంటివి కమల్ హాసన్‌కు అడ్డంకులుగా నిలిచాయి. ఈ క్రమంలోనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు ప్రకటించిన మక్కల్ నీది మయ్యం.. డీఎంకే పార్టీకి మద్దతు తెలిపింది. దీనికి ప్రతిఫలంగా ఇటీవల డీఎంకే పార్టీ.. కమల్ హాసన్‌ను రాజ్యసభకు నామినేట్ చేసింది. తమిళ రాజకీయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలుగులో కూడా సినిమా హీరోలు పార్టీలు పెట్టిన చరిత్ర కనిపిస్తోంది. అప్పట్లో ఎన్టీఆర్.. తెలుగుదేశం పార్టీని స్థాపించి అఖండ విజయంతో సీఎం కుర్చీని దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇదే స్ఫూర్తితో మెగాస్టార్ చిరంజీవి 2008 అసెంబ్లీ ఎన్నికల ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించినా.. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హవాలో కొట్టుకుపోయారు. ఆ తర్వాత పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి కేంద్రమంత్రి కుర్చీతో సరిపెట్టుకున్నారు. ఆ తర్వాత 2014 ఎన్నికలకు ముందు జనసేన పార్టీని స్థాపించిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. ఆ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ కూటమికి మద్దతు తెలిపారు. ఆ తర్వాత ఈ 3 పార్టీలు విడిపోయినా.. మళ్లీ 2024 ఎన్నికలకు కలిసి పోటీ చేసి.. ఘన విజయాన్ని సాధించాయి. దీంతో పవన్ కళ్యాణ్‌కు.. డిప్యూటీ సీఎం కుర్చీ దక్కింది. ఇక తమిళనాడు, తెలుగు రాజకీయాల్లో హీరోల సక్సెస్, ఫెయిల్యూర్ చూసిన తర్వాత 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు విజయ్ దళపతి.. ఏ స్థాయిలో ప్రభావం చూపుతాడు అనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ ఎన్నికలే దళపతి విజయ్‌కి.. రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి లాగా రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని విజయ్ లిఖిస్తారా.. లేక రజినీకాంత్, కమల్ హాసన్ మాదిరిగా వెనకబడతారా అనేది వేచి చూడాల్సి ఉంది.

## నిర్మలమ్మకు పార్టీ పగ్గాలేనా...



చెన్నై, జూలై 7, (న్యూస్ పల్స్)ఉభయ తెలుగు రాష్ట్రాలు సహా, చాలావరకు రాష్ట్రాల్లో, పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలను పూర్తి చేసుకున్న బీజేపీ, పార్టీ జాతీయ అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియను పూర్తి చేసేందుకు సమాయత్తమవుతోంది. ఈనెల 21 న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే, బీజేపీ జాతీయ అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని, బీజేపీ నాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే వారం పది రోజుల్లో, ప్రస్తుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వారసుడు ఎవరో తేలిపోతుందని, బీజేపీ వర్గాల విశ్వసనీయ సమాచారం. అయితే, ఈసారి బీజేపీ జతేఅయ్ అధ్యక్షుని ఎన్నికలో బిగ్ ట్విస్ట్' ఉంటుందని అంటున్నారు. బీజేపే జాతీయ అధ్యక్ష పదవి దక్షణాది రాష్ట్రాలకు, అందునా మహిళా నాయకురాలికి దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారంగా,మీడియాలో ప్రచారం జరుగుతోంది. అలాగే, అధ్యక్ష రేసులో, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్'తో పాటుగా,ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి,తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే వనతి శ్రీనివాసన్‌ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. అయితే దక్షణాది మహిళకు అధ్యక్ష పీఠం అప్పగించాలనే నిర్ణయంలో మార్పు లేకుంటే నిర్మలా సీతారామన్'కు బీజేపీ తొలి మహిళా అధ్యక్షురాలు అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. నిజానికి, గత ఏప్రిల్'లోనే నిర్మలా సీతారామన్ పేరు తెరపైకొచ్చింది. కాగా ఇప్పుడు తాజాగా, కొద్దిరోజుల క్రితం జేపీ నడ్డా, బీఎల్ సంతోష్‌తో నిర్మలా సీతారామన్ భేటీ అయిన నేపథ్యంలో ఆమె పేరు మరో మారు తెరపైకి వచ్చింది. అదలా ఉంటే, ఇంచుమించుగా 45 ఏళ్ల పార్టీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా, పార్టీ అధ్యక్ష బాధ్యతలు మహిళ అప్పగించాలని బీజేపీ తీసుకున్న నిర్ణయం, 'వ్యూహాత్మక' ముందడుగుగా పరిశీలకులు పేర్కొంటున్నారు. రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల నాటికకి మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి వస్తున్నందున, బీజేపే సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుందని అంటున్నారు. అలాగే, దక్షణాది రాష్ట్రాలలో పార్టీని బలోపేతం చేసేందుకు, దక్షణాది మహిళకు పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడ ఉభయ తారకంగా ఉంటుందని అంటున్నారు. అలాగే, ఇంతవరకు, బీజేపీలో ముఖ్య మంత్రులు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, అయిన మహిళలు ఉన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత, లోక్ సభ స్పీకర్, రాష్ట్రాల గవర్నర్లు వంటి రాజ్యాంగ పదవులను అందుకున్న మహిళలు ఉన్నారు.కానీ, పార్టీ జాతీయ అధ్యక్ష పీఠం మాత్రం మహిళా నేతకు ఇంతవరకు దక్కలేదు. అందుకే ఈ సారి తొలిసారిగా, మహిళానేతకు పార్టీ పగ్గాలు అప్పగించే ఆలోచన పార్టీ పెద్దలు ఉన్నారని అంటున్నారు. అదే జరిగితే, నిర్మల సీతరామన్'కు పదవి దక్కితే, అది పార్టీ చరిత్రలోనే కాదు, 'ఫస్ట్' విమెన్ డిఫెన్స్' మినిస్టర్, (ప్రప్రధమ మహిళా రక్షణ మంత్రి ) 'ఫస్ట్' ఫుల్ టైమ్' ఫైనాన్సు మినిస్టర్'తో పాటుగా వరసగా ఎనిమిది సార్లు వార్షిక బడ్జెట్' ప్రవేశ పెట్టిన తొలి' అర్థిక మంత్రిగా రికార్డులు సొంతం చేసుకున్న నిర్మలా సీరామన్' రాజకీయ జీవితంలో మరో మెయిలు రాయిగా నిలిచి పోతుందని అంటున్నారు.

## మృతి చెందిన ఎస్సై కుటుంబానికి 26 లక్షల సహాయం అందించిన సహచరులు

నరసాపురం విధి నిర్వహణలో హైదరాబాద్ వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆలమూరు ఎస్సై అశోక్ కుటుంబాన్ని 2009కి చెందిన ఎస్ఐలు రూ 26 లక్షల చెక్కును అందజేశారు. ఇటీవల సూర్యాపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన కోనసీమ జిల్లా ఆలమూరు ఎస్సై అశోక్ , కానిస్టేబుల్ జీవన్ లు మృతి చెందడంతో వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఉభయ రాష్ట్రంలలో 2009 కు చెందిన ఎస్సైలు 2009 ఎస్సైల వెల్ఫేర్ సొసైటీ నుండి ఫండ్ కలెక్ట్ చేసి ఈరోజు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో అశోక్ కుటుంబ సభ్యులకు రూ 26 లక్షలు చెక్కును కానిస్టేబుల్ కుటుంబానికి రూ 5 లక్షలు అందజేశారు ఈ సందర్భంగా 2009కి చెందిన సిఐ మాట్లాడుతూ తమ సహచరుడు రోడ్డు ప్రమాదంలో మరణించడం తమకు తీరంలోని తమ కుటుంబంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా బ్యాచ్ సభ్యులందరూ ఆదుకునేందుకు వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసి తమకు తోచిన సహాయం చేస్తున్నామని తెలిపారు

## మహేష్ బాబుకు మళ్ళీ నోటీసులు.



హైదరాబాద్, జూలై 7,సాయి సూర్య డెవలపర్స్ కోసం సూపర్ స్టార్ మహేష్ బాబు ఒక కమర్షియల్ యాడ్ చేశారు. హీరోలు యాడ్స్ చేయడం మామూలే. అందుకు గాను వాళ్లకు కోట్ల రూపాయల పారితోషికం లభిస్తుంది. యాడ్స్ వల్ల హీరోలకు లాభం అనుకుంటే పొరపాటే. అప్పుడప్పుడు కేసుల్లో కూడా వాళ్ల పేర్లు రావచ్చు. సాయి సూర్య డెవలపర్స్ స్టార్ట్ చేసిన రియల్ ఎస్టేట్ వెంచర్ కోసం మహేష్ చేసిన యాడ్ ఆయన పేరు కేసుల్లో రావడానికి కారణమైంది.సాయి సూర్య డెవలపర్స్, అలాగే సురానా గ్రూప్ కంపెనీలలో ఆర్థిక అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి దాంతో ఈడీ (ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్) విచారణ చేపట్టింది. ఆ కంపెనీ యాడ్ చేసిన మహేష్ బాబును విచారణకు రావాల్సిందిగా ఏప్రిల్ నెలలో నోటీసులు ఇచ్చింది.సాయి సూర్య డెవలపర్స్ రియల్ ఎస్టేట్ వెంచర్ కేసులో తాజాగా రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ నుంచి మహేష్ బాబుకు నోటీసులు వచ్చాయి. ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు తీసుకోకుండా వెంచర్ స్టార్ట్ చేశారని, డబ్బులు కట్టిన వినియోగదారులకు స్థలాలు ఇంకా ఇవ్వలేదని సమాచారం. స్థలాలకు బదులు తాము కట్టిన డబ్బులు వెనక్కి తిరిగి ఇవ్వాలని కస్టమర్లు కోరగా అది కూడా సాయి సూర్య డెవలపర్స్ చేయలేదు దాంతో రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ ను వాళ్ళు ఆశ్రయించారు. ఫిర్యాదులో మహేష్ బాబును మూడో ప్రతివాదిగా పేర్కొన్నారు. యాడ్ చేయడమే అందుకు కారణం.సాయి సూర్య డెవలపర్స్ యాడ్ చేసినందుకు మహేష్ బాబు ఐదు కోట్ల 90 లక్షల రూపాయలు తీసుకున్నట్లు సమాచారం. అందులో మూడున్నర కోట్ల రూపాయలు నగదు రూపంలో, రెండున్నర కోట్ల రూపాయలను ఆన్లైన్ ట్రాన్స్ఫర్ ద్వారా తీసుకున్నారట. సినిమాల విషయానికి వస్తే... దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమా నాం:29 మహేష్ చేస్తున్న సంగతి తెలిసిందే.

## 91 గ్రామాలకు సోలార్ వెలుగులు

హైదరాబాద్, జూలై 7, తెలంగాణలో 81 గ్రామాలను రూ. 1,273 కోట్లతో సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామాలుగా మార్చేందుకు రెడ్కో టెండర్లు పిలిచింది. ఇందులో రూ. 400 కోట్లు కేంద్రం, రూ. 873 కోట్లు రాష్ట్రం భరిస్తాయి. 16,840 వ్యవసాయ బోర్లు, 40,349 ఇళ్లకు సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తారు. రైతులు మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించి యూనిట్‌కు రూ. 3.13 ఆదాయం పొందవచ్చు. ఈ పథకం విజయవంతమైతే.. గ్రామాల్లో కరెంట్ బిల్లుల భారం పూర్తిగా తగ్గుతుంది.తెలంగాణ వ్యాప్తంగా 81 గ్రామాలను సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామాలకు మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. ఇళ్ల పైకప్పులు, వ్యవసాయ బోర్లకు, ఇతర విద్యుత్ కనెక్షన్లన్నింటికీ సౌరశక్తిని వినియోగించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు రూ. 1,273 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్ట్ కింద సౌర ఫలకాల ఏర్పాటుకు రెడ్కో టెండర్లను ఆహ్వానించింది. మొత్తం వ్యయంలో రూ. 400 కోట్లను కేంద్ర నూతన ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ రాయితీగా అందించనుంది. మిగిలిన రూ. 873 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. జూలై 24లోగా టెండర్లను దాఖలు చేయాలని రెడ్కో సూచించింది.ఈ 81 గ్రామాల్లో 16,840 వ్యవసాయ బోర్లు ఉన్నాయి. ఒక్కో బోరుకు 7.5 కిలోవాట్ల స్థాపిత సామర్థ్యం గల సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తారు. సౌర విద్యుత్ ద్వారా ఉత్పత్తి అయిన కరెంటును బోరుకు వాడుకున్న తర్వాత మిగిలింది సాధారణ గ్రిడ్‌కు సరఫరా అవుతుంది. ఈ విధంగా సరఫరా చేసిన విద్యుత్‌కు గాను బోరు యజమానికి యూనిట్‌కు రూ. 3.13 చొప్పున డిస్కంలు చెల్లిస్తాయి. దీనివల్ల రైతలకు పంటల సాగుతో పాటు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుత అంచనాల ప్రకారం 7.5 కిలోవాట్ల సామర్థ్యంతో ఫలకాలను ఏర్పాటు చేయడానికి దాదాపు రూ. 4.50 లక్షల వరకూ ఖర్చవుతుంది. ఇందులో 30 శాతం కేంద్రం రాయితీగా ఇస్తుంది. మిగిలిన సొమ్మునంతా రైతుల తరఫున ఈ 81 గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా సౌర కంపెనీలకు చెల్లిస్తుంది. ఇది రైతులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ గ్రామాల్లో ఉన్న 40,349 ఇళ్లపై ఒక్కోదానికి 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ పలకాలను ఏర్పాటు చేయాలని రెడ్కో మరో టెండర్ పిలిచింది. మొత్తం 80,698 కిలోవాట్ల స్థాపిత సామర్థ్యంతో ఈ ఫలకాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.వ్యవసాయ బోర్లు (126.30 మెగావాట్లు), గృహాలు (80.69 మెగావాట్లు) కలిపి మొత్తం 206.99 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో సౌర ఫలకాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకానికి మొత్తం రూ. 1,273 కోట్లు కేటాయించినందున, సగటున ఒక మెగావాట్‌కు రూ. 6.15 కోట్లు వెచ్చించనున్నారు. భూమి అందుబాటులో ఉంటే మెగావాట్‌కు రూ. 4 కోట్లలోపే ఖర్చవుతుందని రెడ్కో అంచనా వేస్తున్నప్పటికీ, ఈ గ్రామాల్లో భూసేకరణ లేకుండా బోర్ల వద్ద, ఇళ్లపై సౌరవిద్యుత్ ఏర్పాటుకు ఈ వ్యయం చేయనున్నారు.

# పల్లెలకు ఇంటర్నెట్ సేవలు

హైదరాబాద్, జూలై 7, తెలంగాణ ప్రభుత్వం టి-ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని కోటి ఇళ్లకు ఇంటర్నెట్ కనెక్షన్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ విజ్ఞానాన్ని పొందుతున్నారని ఏఐ సంబంధిత సంస్థ 'పెర్‌ప్లెక్సిటీ' సహ-వ్యవస్థాపకుడు, అఖా అరవింద్ శ్రీనివాస్ ఇటీవల 'ఎక్స్'లో ప్రశంసించారు. వాయిస్ మోడ్ ద్వారా రీసెర్చ్ అసిస్టెంట్‌ను ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకుంటూ పాఠ్యపుస్తకాలకు మించిన విజ్ఞానాన్ని విద్యార్థులు పొందుతున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి అరవింద్ శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలిపారుఅరవింద్ శ్రీనివాస్ ప్రశంసలకు స్పందిస్తూ.. మంత్రి శ్రీధర్‌బాబు కూడా 'ఎక్స్'లో ధన్యవాదాలు తెలిపారు. గత ఆగస్టులో తాను అరవింద్ శ్రీనివాస్‌ను కలిసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ మేధ (ఏఐ)కి ఇస్తున్న ప్రాధాన్యాన్ని, టి-ఫైబర్ ద్వారా మారుమూల పల్లెల్లోనూ ఇంటర్నెట్ సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని వివరించినట్లు గుర్తు చేశారు. 'మా ప్రభుత్వ కృషి వల్ల అడవి శ్రీరామపూర్ వంటి ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా 'పెర్‌ప్లెక్సిటీ ఏఐ' వంటి సిలికాన్ వ్యాలీ-గ్రేడ్ టెక్నాలజీలను యాక్సెస్ చేయగలుగుతున్నారు. డిజిటలీకరణలో గ్రామీణ-పట్టణ అంతరాన్ని తగ్గించడానికి తెలంగాణ కట్టుబడి ఉంది. మా పురోగతిని వేగవంతం చేయడంలో మాతో కలిసి పనిచేయాలని ఆహ్వానిస్తున్నా.' అని శ్రీధర్ బాబు వెల్లడించారు.టి-ఫైబర్ (తెలంగాణ ఫైబర్ గ్రిడ్) ప్రాజెక్ట్ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యాపార సంస్థలకు, విద్యాసంస్థలకు హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ఆన్‌లైన్ విద్య, రిమోట్ లెర్నింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. విద్యార్థులు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని పొందగలరు. టెలిమెడిసిన్ సేవలు అందుబాటులోకి వచ్చి, మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయి. చిన్న వ్యాపారాలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి అవకాశం లభిస్తుంది. ఈ-గవర్నెన్స్ సేవలు ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయి.

# గులాబీ నేతల సైలెంట్ ఎందుకు..




కరీంనగర్, జూలై 7, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది కరీంనగర్ జిల్లానే.. అంతేకాకుండా గులాబీ పార్టీకి ఆజిల్లానే ఊపిరి పోసింది.. అప్పుడు తెలంగాణ ఉద్యమ సమయంతో పాటు.. అధికారంలోకి రావడంలో కరీంనగర్ జిల్లానే అండగా నిలిచింది.. అలాంటి జిల్లాలో బిఆర్ఎస్ నేతలు కొంతకాలంగా పూర్తిగా సైలెంటై పోయారు. కీలక నేతలంతా హైదరాబాద్‌లోనే మకాం వేస్తున్నారు. ఒక్కటి.. రెండు కార్యక్రమాలు చేసి.. చేతులు దులుపుకుని వెళ్లి పోతుండటంతో గులబీ శ్రేణులకు దిశానిర్దేశం లేకుండా పోయిందంట. బీఆర్ఎస్‌కు కంచుకోటగా నలిచిన కరీంనగర్ జిల్లా. గతంలో.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గులాబీ పార్టీకి కంచుకోట.. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి 2018 ఎన్నికల వరకు.. అక్కడ ఆ పార్టీ పట్టు నిలుపుకుంటూ వచ్చింది. అన్ని ఎన్నికల్లో 90 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ ఖాతాలో పడ్డాయి. 2023 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గాలిలో?13 స్థానాలకు గాను 5 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. మిగతా నియోజకవర్గాల్లో కూడా గట్టి పోటీ ఇచ్చింది. సహజంగా కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత తొలి 6 నెలలు ప్రతిపక్షాలు సైలెంట్‌గా ఉంటాయి. 16 నెలలు గడుస్తున్నా కనపించని బీఆర్ఎస్ దూకుడు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా.. బీఆర్ఎస్ దూకుడు మాత్రం కనబడటం లేదు. ఇప్పటికీ కరీంనగర్ జిల్లాలో గులాబీ పార్టీ క్యాడర్ బలంగానే ఉంది.. హుజురాబాద్ ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి ఒక్కరే కాస్తా దూకుడుగా వెళ్తున్నారు. మిగితా నేతలంతా.. ఏదైనా పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమం ఉన్నప్పుడు మాత్రమే స్పందిస్తున్నారు. కేటీఆర్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మాత్రం హడావుడి చేస్తున్నారు. మిగితా సమయాల్లో చడీ చప్పుడు చేయడం లేదు. మాజీ ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, పుట్ట మధు, కోరుకంటి చందర్. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులంతా సైలెంటయ్యారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మంథని మాజీ ఎంఎల్ఏ పుట్ట మధు, రామగుండం మాజీ ఎంఎల్ఏ కోరుకంటి చందర్, మానకొండూరు మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్, హుస్నాబాద్ మాజీ ఎంఎల్ఏ సతీష్ బాబు తదితర నేతలు పూర్తిగా దూకుడు తగ్గించారు. గెలిచిన ఎంఎల్ఎలు మాత్రం అప్పుడప్పుడు ప్రెస్ మీట్ పెడుతూ ఉన్నామంటే ఉన్నాం అనిపించుకుంటున్నారు. సైలెంట్ అయిన మాజీ మంత్రి గంగుల కమలాకర్. త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇక్కడ మాత్రం అందుకు తగ్గట్టుగా సమావేశాలు జరగడం లేదు. క్యాడర్ను ఏ మాత్రం సమయత్తం చేయడం లేదు. మెజారిటీ నేతలు అంతా హైదరాబాద్లో ఉంటున్నారు. పార్టీ ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తే మాత్రం నియోజకవర్గాలకు వచ్చి కార్యక్రమాలు నిర్వహించి వెళ్తున్నారు. ఎప్పుడు దూకుడుగా ఉండే మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా సైలెంట్ అవ్వడం చర్చనీయాంశంగా మారింది. సమయం చూసి దూకుడు పెంచుతారంట. గతంలో తరచూ పార్టీ సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు.. ఇప్పుడు ఆరు నెలల నుంచీ ఒక్క సమావేశం కూడా నిర్వహించ లేదు. ప్రధాన పార్టీ బీఆర్ఎస్ సైలెంట్గా ఉండటంతో.. కాంగ్రెస్‌తో పాటు బిజెపి ఆ జిల్లాలో బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. అయితే తాము సమయం చూసి దూకుడు పెంచుతామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారంట. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి కాంగ్రెస్‌కి గుణపాఠం చెబుతామని క్యాడర్‌కి భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారంట. అదేమంటే ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంస్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ముందుకు రావడం లేదని అంటున్నారంట. మరి గులాబీ నేతలు యాక్టివ్ అయ్యేది ఎప్పుడో కాని అప్పటికి ఆ పార్టీ క్యాడర్ చెల్లచెదురు అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది. మొత్తమ్మీద జిల్లా బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ పగ్గాలు చేజారక మౌనముద్ర దాలుస్తుండటం .. కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమవ్వడం, తమ నేతలు అడ్రస్ లేకుండా పోవడంతో జిల్లా పార్టీ శ్రేణులు ఏ చిన్న పని వచ్చినా దిక్కులు చూడాల్సి వస్తోందంట.

## ఎరువుల కోసం ఆందోళనలు

నిజామాబాద్, జూలై 7, తెలంగాణలో రైతాంగం అవస్థలు వ్యవసాయ అధికారులకు పట్టడం లేదు. ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వ్యవసాయ అధికారులకు ముందు చూపు కొరవడటంతో అన్నదాతలు అవస్థలు పడున్నారు. ఇదంతా అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి యూరియా కొరత అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ రైతులు రోడ్డెక్కుతున్నారు. పంట అదును దాటుతున్నా.. సరిపడా యూరియా సరఫరా చేయడంలో విఫలమైన అధికారుల తీరును దుయ్యబడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుల్లపెల్లి లోని రైతులు గంటల తరబడి ఎరువుల కోసం క్యూలైన్ లో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంకా నిలబడే ఓపిక లేక తమ చెప్పులను క్యూలైన్ లో వదిలేసి పక్కకు వెళ్లి కూర్చుంటున్న దుస్థితి కళ్లకు కడుతోంది. వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సాగుచేసిన మక్కజొన్న వంటి పంటలకు మందు వేసే సమయం ఆసన్నమైనా యూరియా కొరత పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందన్న ఆందోళన రైతాంగంలో వ్యక్తం అవుతోంది. దీంతో రైతాంగం. యూరియా కోసం సొసైటీల ఎదుట పడిగాపులు కాస్తున్నారు. చెప్పులు లైన్‌లో పెట్టి పొద్దంతా పనులు మానుకుని వేచి ఉంటున్నారు. అయినా వారికి ఒకటి, రెండు సంచులకు మించి యూరియా దొరకడం లేదు. ఆ అరకొర సరఫరా వల్ల ఇసుమంతైనా ప్రయోజనం లేకుండా పోతోందని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సహకార శాఖ అధికారుల మాయాజాలానికి తోడు వ్యవసాయశాఖ నిర్లక్ష్యం అన్నదాతలకు శాపంగా మారిందంటున్నారు. ఒకవైపు ఎరువుల కొరతను నిరసిస్తూ రైతులు రోడ్డెక్కుతుంటే, మరోవైపు అసలు కొరతే లేదని యంత్రాంగం చెబుతుండడం విడ్డూరంగా ఉంది.

# ఎమ్మెల్యే పదవికి రాజాసింగ్ రాజీనామా...



హైదరాబాద్, జూలై 7,తెలంగాణలో ఇప్పటికే జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక అనివార్యం కావడంతో అన్ని పార్టీలూ అభ్యర్థుల ఎంపికపై కసరత్తులు చేస్తున్నాయి. గెలుపు గుర్రాలను బరిలోకి దింపి సత్తా చాటాలన్న వ్యూహాలు, ప్రణాళికలలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే ఆయా పార్టీలలో ఆశావహులు తమతమ ప్రయత్నాలు షురూ చేసేశారు. అయితే జూబ్లీహిల్స్ కు మాత్రమే కాదు.. రాష్ట్రంలో మరో అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక అనివార్యమన్న పరిస్థితులు నెలకొన్నాయి. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయకపోయినప్పటికీ.. ఉప ఎన్నిక తప్పని పరిస్థితి ఏర్పడే అవకాశాలే మెండుగా ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. ఇందుకు కారణం రాజసింగ్ తీరు పట్ల బీజేపీ హైకమాండ్ తీవ్ర ఆగ్రహంగా ఉందని.. ఆయనపై అనర్హత వేటు వేయాలని నేడో, రేపో బీజేపీ అసెంబ్లీ స్పీకర్ ను కోరే అవకాశాలున్నాయనీ అంటున్నారు. తెలంగాణ బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం ఇప్పటికే రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు లేఖరాయాలన్న నిర్ణయం జరిగిపోయింది. మొదటి నుంచీ రాజాసింగ్ వ్యవహార శైలిపై బీజేపీ అధినాయకత్వం ఆగ్రహంగానే ఉందంటున్నారు. పార్టీ లైన్ దాటి వ్యాఖ్యలు చేయడం, ఏకంగా పార్టీకి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలతో పార్టీ హైకమాండ్ ఆయనపై చర్యలు తీసుకోవాలని భావిస్తున్నది. పార్టీ చర్యలు తీసుకునేలోగానే ఆయన ఏకంగా పార్టీకి రాజీనామా చేసేసి.. కావాలంటే తనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు లేఖ రాసుకోండి అని సవాల్ కూడా చేశారు. దీంతో ఇంకెంత మాత్రం ఉపేక్షించకుండా రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను కోరుతూ లేఖ రాయాలన్న నిర్ణయానికి బీజేపీ వచ్చేసిందంటున్నారు. అందుకే ఆయన రాజీనామాను ఆమోదించి, ఆ వెంటనే ఎమ్మెల్యేగా ఆయనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను కోరాలని బీజేపీ భావిస్తోంది. ఇదే జరిగితే.. గోషామహల్ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక అనివార్యమౌతుంది. అయితే బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని కోరిన వెంటనే అందుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని భావించలేం. ఒక వేళ స్పీకర్ బీజేపీ కోరిన మేరకు రాజాసింగ్ పై అనర్హత వేటు వేస్తే కనుక జూబ్లీహిల్స్ తో పాటే.. గోషామహల్ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలున్నాయి.ఇది జరగాలంటే.. జూబ్లీహిల్స్ బై పోల్ షెడ్యూల్ విడుదలయ్యే లోగా బీజేపీ రాజాసింగ్ రాజీనామాను ఆమోదించి, స్పీకర్ ను అనర్హత వేటు వేయాలంటూ లేఖ రాయాల్సి ఉంటుంది. ఆ లేఖకు స్పీకర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఆమోదం తెలపాల్సి ఉంటుంది.

## వాటర్ వార్...

హైదరాబాద్, జూలై 7, తెలంగాణలో డైవర్షన్ రాజకీయాలు నడుస్తున్నాయా? అధికార పార్టీ లేవనెత్తిన అంశాలను పక్కదారి పట్టేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోందా? రోజుకో అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల అటెక్షన్‌ను తనవైపు డైవర్ట్ చేస్తోందా? బీజేపీని కార్నర్ చేసేందుకు బీఆర్ఎస్ వేసిన ఎత్తుగడా? అవుననే అంటున్నారు కాంగ్రెస్ నేతలు. అసలు ఏం జరుగుతోంది? శనివారం కేటీఆర్.. ఆదివారం హరీష్‌రావు.. అధికార పార్టీ నేతలు లేవనెత్తిన అంశాలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తోంది బీఆర్ఎస్. రేవంత్ సర్కార్‌ని ఇరుకున పెట్టేందుకు రోజుకో అంశాన్ని తెరపైకి తెస్తున్నారు ఆ పార్టీ నేతలు. పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోందన్నది ఎమ్మెల్యే హరీష్‌రావు మాట. హరీష్‌రావు వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ గట్టిగానే కౌంటరిచ్చారు. ప్రతీ ఏడాది జులై చివర్లో లేకుంటే ఆగస్టు మొదటి వారంలో కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి పంటలకు నీరందిస్తామని తెలిపారు. ఈసారి అదే విధానం అమలు చేస్తామని, ఈ విషయంలో రైతులు సందేహించాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలంటూ హరీశ్‌రావు పదే పదే మాట్లాడటాన్ని తప్పుపట్టారు. పదేళ్లలో చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందిపోయి బీఆర్ఎస్.. మేడిగడ్డ, కల్వకుర్తి అంటూ రైతులను మోసం చేయాలని చూస్తోందన్నారు. బీఆర్ఎస్ అసమర్థత, నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందన్నారు.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఇప్పటికీ ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి సదరు మంత్రి ఉత్తమ్. గతంలో మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, అక్కణ్నుంచి ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు గేట్లు ఎత్తి సముద్రానికి పంపించి ప్రజాధనాన్ని గోదారిలో పోసిన విషయం మరిచిపోయారా? అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గరి కన్నెపల్లి పంప్ హౌజ్? నుంచి నీటిని లిఫ్ట్ చేసి తర్వాత అన్నారం, సుందిళ్లకు నీటిని ఎత్తిపోయాలన్నారు. ఆ మూడు బ్యారేజీలను తప్పుడు సాంకేతిక టెక్నాలజీతో గత ప్రభుత్వం నిర్మించిందని, ఈ బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంతకీ బీఆర్ఎస్ నేత హరీష్‌రావు ఏమన్నారు? కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద నీరు తీసుకునే స్థాయి కంటే రెండున్నర మీటర్ల ఎక్కువ ఎత్తులో నీళ్లు ఉన్నాయన్నారు. అయినా మోటార్లను ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేడిగడ్డ సంబంధం లేకుండా కన్నెపల్లి నుంచి నీళ్లు తీసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. సాగునీటి కోసం రైతులు అల్లాడు తుంటే, ప్రభుత్వం ఈ విషయంలో ఉదాసీనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. రైతులను ఆదుకోవడానికి తక్షణమే పంప్‌హౌస్ మోటార్లను ప్రభుత్వం ప్రారంభిస్తుందా లేకుంటే తాము వెళ్లి ఆన్ చేస్తామని నిలదీశారు. అన్ని జిల్లాల నుంచి లక్షలాది మంది రైతులతో పంప్‌హౌస్‌కి మోటార్లను ఆన్ చేస్తామని హెచ్చరించారు హరీష్‌రావు.

# కొత్త ఆటోలపై కీలక రూల్స్, మాఫియాకు చెక్!

హైదరాబాద్, జూలై 7, హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్. కొత్త ఆటోల కొనుగోలుపై ఆంక్షలను ఇటీవల ఎత్తేసిన ప్రభుత్వం ఇప్పుడు మరిన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. మాఫియాకు అడ్డుకట్టవేసేలా కీలక నిర్ణయం తీసుకుంది. సిండికేట్‌లకు అవకాశం లేకుండా రూల్స్ ఫ్రేమ్ చేసింది. ఈ మేరకు జీవోను జారీ చేసింది. అవుటర్ రింగ్‌రోడ్ పరిధిలోపు ఉన్న వాళ్లకు మాత్రమే అవకాశం కల్పిస్తోంది.ఈ మధ్యనే ప్రభఉత్వం 65 వేల ఆటో పర్మిట్‌లకు ఓకే చెప్పింది ప్రభుత్వం. ఇందులో ఎలక్ట్రిక్ ఆటోలు 20 వేలు ఉంటే 10 వేల ఎల్పీజీ, మరో 10 వేలు సీఎన్‌జీ పర్మిట్‌లు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న ఎల్పీజీ, డీజిల్, పెట్రోల్ ఆటోలకు మార్పులు చేర్పులు చేసుకొని ఎలక్ట్రిక్‌గా మార్చుకునే వెసులుబాటు కల్పించింది. ఈ పర్మిట్‌లు ఎవరికి ఇవ్వాలనే అంశంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జీవో 263కి అనుగుణంగా ఈ రూల్స్‌ను రూపొందించారు. హైదరాబాద్‌లో పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు తీసుకుంటున్న నిర్ణయాల్లో భాగంగా ఆదివారం కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది రవాణాశాఖ. తెలంగాణలోని ఏ డీలర్ వద్దైనా సరే ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపింది. అయితే హైదరాబాద్‌లో ఆ ఆటో తిప్పాలనుకునే వారు మాత్రమ లోకల్‌గా డ్రైవింగ్ లైసెన్స్, ఓఆర్ఆర్‌లోపు అడ్రెస్ ప్రూఫ్ ఉండాలని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్టు కచ్చితంగా ప్రూఫ్‌లు ఇవ్వాలి. కొనుగోలుదారుడు హైదరాబాద్‌లో ఉంటున్నాడా లేదా అనేది తేల్చాల్సిన బాధ్యత పూర్తిగా డీలర్లకే విడిచిపెట్టారు. వాహనం కొనుగోలు చేసినప్పుడు సదరు వ్యక్తి ఆటో లేదా కారు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, పుట్టిన తేదీ, ఔటర్ పరిధిలో ఉంటున్నట్టు రెండు అడ్రస్ డాక్యుమెంట్స్ ఇవ్వాలి. ఆ తర్వాత వాహనం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతోంది. వాహనం కొనుగోలుదారు ఇచ్చిన వివరాలు సరిగా ఉంటే ప్రక్రియను ప్రారంభించి వాటిని సదరు డీలర్లు సీఎఫ్ఎస్‌టీ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎంటర్ చేయాలి. ఆ వివరాలను ఆర్టీఏ అధికారులు పరిశీలిస్తారు. 24 గంటల్లోనే దీనిపై అధికారులు స్పందించాల్సి ఉంటుంది. సదరు వ్యక్తి ఇచ్చిన వివరాలు సరైనో కావో నిర్ధారించుకున్న తర్వాతే వాహనం కొనుగోలు ప్రక్రియ ముందుకెళ్తుంది. ఒకసారి ఆర్టీఏ అధికారులు సదరు వ్యక్తి వివరాలు నిర్ధారించిన తర్వాత డ్రైవర్లు వాహనం కొనుగోలు చేయాలి. ఈ కొనుగోలు కూడా 60 రోజుల్లో పూర్తి చేయాలి. ఆర్టీఏ అధికారుల నుంచి అనుమతులు వచ్చిన 60రోజులు అంటే రెండు నెలలోపు ఆటో కొనుగోలు చేయకుంటే ఆ అనుమతులు ఆటోమేటిక్‌గా రద్దు అవుతాయి. పర్మిట్లకు ఉన్న డిమాండ్ దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే పాత ఆటో పర్మిట్ ఉందని దాని స్థానంలో కొత్త ఆటో కొనేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఈ పర్మిట్‌ల ప్రక్రియ సజావుగా సాగేందుకు కొత్త సాఫ్ట్‌వేర్ క్రియేట్ చేశారు. ఆటో కొనుగోలు చేయాలనుకునే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్స్ అడ్రెస్‌తోపాటు మరో అడ్రెస్ ప్రూఫ్ ఏదైనా చూపించాలి. ఇలా చూపించి పర్మిషన్ తీసుకున్న వ్యక్తులకు ఒకరికి ఒక ఆటో పర్మిషన్ మాత్రమే ఇస్తారు. గతంలో ఆ వ్యక్తి పేరుపై ఆటో రిక్షాలు ఉంటే మాత్రం అనర్హులుగా ప్రకటిస్తారు. తన పేరు మీద ఎలాంటి ఆటో పర్మిషన్ లేదని అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారు. నిరుపేదలకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయంతో ఎక్కువ మంది లబ్ధిపొందాలని ప్రభుత్వం చూస్తోంది. ముందుగా వచ్చిన వాళ్లకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. డీలర్లు కూడా ఆర్టీఏ అనుమతులు వచ్చిన వారికే ఆటోలు అమ్మాల్సి ఉంటుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలి. ప్రాసెసింగ్ పేరుతో , ఇతర సర్వీసుల పేరుతో డబ్బులు వసూలు చేయడం నేరం అవుతుంది. బ్లాక్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఇలాంటి ఒక్క ఫిర్యాదు వచ్చినా చర్యలు తప్పవని రవాణా శాఖ హెచ్చరించింది. పర్మిట్‌లను తమ గుప్పెట్లో పెట్టుకుంటున్న ఫైనాన్షియర్‌లు కాసులు దండుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకొచ్చిన విధానంతో కొంత వరకు మార్పు వచ్చే అవకాశం ఉందని ఆటో డ్రైవర్లు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఉన్న పర్మిట్‌లు చూపించే కొత్త ఆటోలు కొనుగోలు చేస్తున్నారు. దీనికి కూడా ప్రభుత్వం నో చెప్పడం అక్రమ వ్యాపారనికి అడ్డుకట్టపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## విఆర్ స్కూలు ను మళ్లీ తెరిపించాం

## మంత్రి నారాయణ



నెల్లూరులోని విఆర్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంత్రులు నారాయణ, ఆనం తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విఆర్ స్కూల్ ను 1850 లో హిందూ స్కూల్ గా ప్రారంభించారు అనంతరం స్కూల్ నిర్వహణ కష్టంగా మారడం తో వెంకటగిరి రాజా వారు స్కూల్ నిర్వహణ బాధ్యత తీసుకున్నారు. తాను విఆర్ స్కూల్ లోనే చదువుకున్నా అని మళ్ళీ ఇదే స్కూల్ లో ఉపాధ్యాయుడి గా పనిచేశానని అన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్ధికంగా నాశనం చేయడం తో పాటు ఈ స్కూల్ ను కూడా మూసివేశారు. ఞ4 విధానం లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి అనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు తో నా కుమార్తె షరిణి కూడా ముందుకు వచ్చి విఆర్ స్కూల్ ను అభివృద్ధి చేశాం. డీఎస్ఆర్ అనే కాంట్రాక్టర్ ను తీసుకు వచ్చి విఆర్ స్కూల్ ను చూపించగా వారు మూలా పేట లోని స్కూల్ ను విఆర్ స్కూల్ లాగా అభివృద్ధి చేస్తున్నారు. విపిఆర్ కూడా ఈ స్కూల్ చూసాక వారు కూడా కొన్ని స్కూల్స్ ను అభివృద్ధి చేస్తా అని చెప్పారు. నన్ను ఎమ్మెల్యే గా గెలిపించడం వల్లనే నెల్లూరు లో అభివృద్ధి పనులు చేయగలుగుతునక్నానని అన్నారు

## ఝరికోన మడుగులో యువకుడు గల్లంతు

రాయచోటీ స్నేహితులతో కలిసి సరదాగా ఝరికోనకు వెళ్లి మడుగులో యువకుడు గల్లంతయ్యాడు. సోమవారం వెలుగుచూసిన ఘటనపై వివరాలు.. రాయచోటికి చెందిన ఉస్మాన్, శెట్టిపల్లికు చెందిన ఎనిమిది యువకులతో కలిసి ఆదివారం ఝరికోన ప్రాజెక్టుకు వెళ్లారు. ఈత కొడదామని యువకులు దిగారు. వారిలో ఉస్మాన్ గల్లంతయ్యాడు. మిగితా నలుగురు యువకులు బయటకొచ్చి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి రాత్రి వరకు గాలించిన మృతదేహం లభించలేదని తెలిపారు

# మంగళగిరి ఎయిమ్స్‌లో ఆధునిక సేవలు

మంగళగిరి: గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఏఐఐఎంఎస్-ఎయిమ్స్) కార్డియాలజీ విభాగంలో కొత్త సేవలు ప్రారంభమయ్యాయి. 7వ తరం బై-ప్లేన్ క్యాత్ ల్యాబ్, ట్రెడ్ మిట్ టెస్ట్(టీఎంసీ)మెషిన్‌ను ఈరోజు ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ ప్రారంభించారు. ఈ అధునాతన వ్యవస్థ తమ సంస్థను గుండె సంరక్షణలో ముందంజలో ఉంచుతుందని ఈడీ అండ్ సీఈఓ ప్రొఫెసర్ అహంతేమ్ శాంతా సింగ్ చెప్పారు. ఇది రోగుల భద్రత, ఖచ్చితత్వం, ఫలితాలను మెరుగుపరుస్తూ ప్రపంచ స్థాయి రోగ నిర్ధారణ, ఇంటర్వెన్షనల్ సేవలను అందించడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు.

# అక్రమ సంబంధం అనుమానంతో ఒకరికి కత్తిపోట్లు

నాగర్ కర్నూలు భార్య మీద అనుమానంతో ఓ వ్యక్తిని కత్తితో పొడిచిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. వెల్దండ మండలం రాచూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన చిలకమర్తి బాలసుబ్రమణ్యం అనే వ్యక్తి పై చేసిన కత్తిపోట్ల కలకలం లేపింది.. రాచూరు గ్రామానికి చెందిన మాడుగుల సదా మంత్, భార్య, బంధువు అనారోగ్యంతో గాంధీ ఆస్పత్రిలో సర్జరీ కోసం చేరారు. భార్య అదే ఆసుపత్రిలో పనిచేస్తున్న ఏపీకి చెందిన చిలకమర్తి సుబ్రమణ్యం అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ఇద్దరి మధ్య చనువు పెరగడంతో తరచూ కలుసుకు వస్తున్నారు... ఇద్దరి ప్రవర్తన భర్తకు అనుమానం వచ్చింది. దాంతో బాలసుబ్రహ్మణ్యాన్ని గ్రామానికి పిలిపించి ఆమె ఇంట్లోనే ఇద్దరు కలిసి మద్యం సేవించారు. నా భార్యతో అక్రమ సంబంధం పెట్టుకుంటావా అంటూ అతనిపై దాడి చేసి కత్తితో మూడు పోట్లు పొడిచాడు దాంతో అతను అరుపులు కేకలు పెట్టుకుంటూ తప్పించుకుని కల్వకుర్తి ఆసుపత్రికి చేరాడు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతని ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై గురుమూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మల్లంపేట రహదారి పై స్దానికుల ధర్నా

కుత్బుల్లాపూర్ మల్లంపేట నక్ష ప్రకారం ( పాత హైదరాబాదు )రహదారి ని తక్షణమే ఓపన్ చేయాలని మల్లంపేట గ్రామస్తులు దర్నాకు దిగారు. ఆదివారం ప్రణీత్ ఆంటీలియా ప్రహరీ గోడ ను కూల్చావేసారని ఆవేదన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించిన విషయం తెలుసుకొని మల్లంపేట స్దానికులు ఎదురు నిరసన వ్యక్తం చేసారు. ప్రణీత్ ఆంటీలియా గేట్ ను తక్షణమే ఓపన్ చేయాలని ధర్నాకు దిగారు. గతం లో గ్రామ నక్ష ప్రకారం హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసాం. హైడ్రా చొరవతో పాత హైదరాబాద్ రోడ్డు, అంతర్గత రోడ్లు కూల్చి వేశారు. మల్లంపేట ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యలు ఉండవని మల్లం పేట అవుటర్ రింగు రోడ్డు వద్ద వాహనాల రాకపోకలు సాగించేలా ప్రణీత్ ఆంటీలియా ప్రహరీ ని తొలగించారు.

దీంతో నిన్న తమ ప్రహరీ గోడ తొలగింపు అన్యాయమని తనకు న్యాయం చేయాలని ప్రణీత్ యాంటీలియా వాసులు దర్మా చేయగా మా మల్లంపేట రహదారి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని మల్లంపేట వాసులు ధర్నా కు దిగారు.

# చిత్తూరు జిల్లాలో జగన్ పర్యటన

మాజీ సీఎం జగన్ జూలై 9న చిత్తూరు జిల్లా పర్యటన చేయనున్నారు. బంగారుపాళ్యం మార్కెట్ యార్డుకు వెళ్లి మామిడి రైతులను పరామర్శించనున్నారు. తర్వాత రెండు రోజులు కడప జిల్లాలో పర్యటించనున్నారు. సోమవారం పులివెందులకు చేరుకుని, మంగళవారం ఉదయం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్కు వెళ్లి నివాళులర్పిస్తారు.

# జూలై 9న జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




పొన్నూరు, జూలై 07 : కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అనుకూలమైనటువంటి 40 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి యజమానుకు అనుకూలముగా చేసినందుకు నిరసనగా సోమవారం గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణము ఐలాండ్ సెంటర్ నందు భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ధర్నాకు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య అధ్యక్షత వహించగా, ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోర్స్ వల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని దానిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన అన్ని రంగాలకు సంబంధించిన కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొంటున్నారని పొన్నూరులో కూడా కార్మిక వర్గం ఉద్యోగులు భారీ సంఖ్యలో జూలై 9వ తేదీన సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా కౌన్సిల్ మెంబర్ గుంటూరు ఏడుకొండలు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్నామని ఆ సంక్షేమ బోర్డు ద్వారా గతంలో గత ప్రభుత్వాలు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు గానీ, చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు గానీ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం ఇచ్చారని గత ప్రభుత్వ కాలము నుండి కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఏమి ఇవ్వలేదని, ఇప్పుడు సంక్షేమ బోర్డులో నిధులు వాడుకొని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిక్కిలి జాన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఇవ్వలేని 46 వేల క్లైములను లను మేము పరిష్కరిస్తామని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని పునరుద్ధరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయకుండా అన్యాయం చేస్తుందని అన్నారు సంక్షేమ బోర్డుని కాపాడుకునేంతవరకు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు. కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎక్కడో ఒకచోట పవన్ కళ్యాణ్ ఆయన నియోజకవర్గంలోని ఎలక్ట్రిషన్కు 40 మందికి మాత్రమే కిట్లు ఇచ్చారని రాష్ట్రంలో ఉన్న మిగతా కార్మికులంతా కూడా భవన నిర్మాణ కార్మికులే కాబట్టి ఆయన ఇచ్చినటువంటి వాగ్దానం మేరకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శివాజీ, సూరిబాబు, కోటేశ్వరరావు, రామయ్య, రాడ్ బెండింగ్ యూనియన్ నాయకులు సంజీవరావు, సుబ్బారావు, పెయింటింగ్ యూనియన్ నాయకులు హెబ్రీజర్ బాబు, రంగా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐలాండ్ సెంటర్ నుండి బైక్ ర్యాలీ కూరగాయల మార్కెట్ ఎమ్మార్వో ఆఫీస్ మీదుగా ఏపీఎస్ఆర్టీసీ డిపో వరకు తిరిగి ఎస్ పి పి రోడ్ గుండా ఐలాండ్ సెంటర్ కు చేరింది. జులై 9వ తేదీన జరిగే దేశదేపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని కాపాడుకుంటామని కార్మికులు ప్రతిజ్ఞ చేశారు.

# రైతే.. దేశానికి వెన్నెముక..

**అన్నదాతను కాపాడుకోవాలిసాంకేతికత**
**- ప్రాచీన పద్ధతులను అనుసరించాలి**
**వ్యవసాయానికి పూర్వ వైభవం తీసుకురావాలి**
**సేంద్రియ ఎరువులను వినియోగించాలి**
**నాణ్యమైన దిగుబడిన సాధించాలి**
**అప్పుడే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**
**రైతన్నలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రాస్**
**- కృషి విజ్ఞాన కేంద్రం సేవలను అభినందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

రేణిగుంట మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయం సంక్షోభానికి గురవుతోందని, ఈ నేపథ్యంలో దేశానికి వెన్నెముక ఆయన రైతును కాపాడుకోవాల్సి సామాజిక బాధ్యత తమ అందరి పై ఉందన్న కర్తవ్యాన్ని గుర్తు చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. సాంకేతికత-ప్రాచీన పద్ధతులను అనుసరించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడం పై దృష్టి పెట్టాలని ఆయన అన్నదాతలకు సూచించారు. ఆధునిక యుగంలో కూడా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే అధునాతన పద్ధతుల పై అవగాహన కల్పిస్తూ రైతులను చైతన్య పరుస్తున్న రాస్ -కృషి విజ్ఞాన కేంద్రం సేవలను ఎంపీ ఈ సందర్భంగా కొనియాడారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రేణిగుంట మండలం, కరకంబాడి పంచాయతీ, వనస్థలి సమీపంలోని రాస్- కృషి విజ్ఞాన కేంద్రంలో ఖరీఫ్ పంటలకు సంబంధించి., రైతులకు శిక్షణ.., ఇన్ పుట్స్ పంపిణీ.., షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు రాస్- కృషి విజ్ఞాన కేంద్రానికి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు..,రాజ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం, అసోసియేట్ డైరెక్టర్ సుమతి, రాసు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, ప్రోగ్రెసివ్ ఫార్మర్ నాగేశ్వరరాజు.., రాసు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు రాజశేఖర్ నాయుడు, ప్రోగ్రెసివ్ ఫార్మర్ కొండ యాదవ్, కెవికె సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం రాస్- కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎన్జీరంగా విగ్రహానికి చిత్తూరు ఎంపీ, కెవికె అధికారులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తరువాత రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కె వి కె శాస్త్రవేత్తలు అనుసరిస్తున్న వ్యవసాయ అధునాతన పద్ధతులు, పరిశోధనలకు సంబంధించిన వివరాలను రాస్- కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు వివరించారు. అంతేకాకుండా రాస్- కృషి విజ్ఞాన కేంద్రంలో వేసిన పంటలు.., ఆయుర్వేద మొక్కల పనితీరును, చెరకు, మామిడి, వేరుశనగ, పౌల్ట్రీ విషయంలో అనుసరిస్తున్న విధానాలు, అధిక దిగుబడులు సాధించడం ఎలా అన్న అంశాలను కూలంకుషంగా ఎంపీకి వివరించారు. కెవికె శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనల పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత నిర్వహించిన అవగాహన సదస్సులో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ..నవీన యుగంలో వ్యవసాయం కష్టతరంగా మారిందన్నారు. అధునాతన పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేస్తున్నా.., ప్రకృతి వైపరీత్యాలు కన్నెర్ర చేయడంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దిగుబడి లాభసాటిగా ఉన్నా.., పంటకు మద్దతు ధర లభించక.. వ్యవసాయం భారంగా మారిందన్నారు. అన్నదాతలకు ప్రభుత్వం అండగా నిలిచినా.., సంక్షోభం నుంచి వ్యవసాయాన్ని గట్టెక్కించలేక పోతుందన్నారు. ఈ నేపథ్యంలో రైతన్నలు సాంకేతిక ప్రాచీన పద్ధతులను అనుసరించి, వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. సేంద్రీయ ఎరువులను వినియోగించి నాణ్యమైన దిగుబడులను సాధించాలని చిత్తూరు ఎంపీ అన్నదాతలకు సూచించారు. అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని తెలియజేశారు. అవగాహన సదస్సులో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లను ఎంపీ అందజేశారు. రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సేవలను ఆయన కొనియాడారు. ఈ అవగాహన సదస్సులో కెవికె అధికారులతో పాటు టిడిపి చిత్తూరు జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు, కెవికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# బాధితులకు బాసటగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

**సీయం సహాయ నిధి ద్వారా ఆప్తులకు ఆపన్న హస్తం**
**8 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దగ్గుమళ్ళ ప్రసాదరావు**
**చిత్తూరు పార్లమెంటు సభ్యునికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు**



చిత్తూరు పార్లమెంటు పరిధిలోని పలు బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు... ఆపదలో ఉన్న ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎనిమిది మంది బాదితులకు సుమారు 13,27,560 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. చిత్తూరులోని ఎంపీ కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీజ్ ఫండ్ చెక్కులను అందజేసారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని, పేద ప్రజల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న చిత్తశుద్ధిని వివరించారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పొందిన వారిలో పెనుమూరు మండలం, పెలితళ్లు గ్రామానికి చెందిన యన్.నాధముని( 42,746),జీడీ నెల్లూరు మండలం, వింజం గ్రామానికి చెందిన కె.మోహన్ రెడ్డి (44,195),ఐరాల మండలం, పొలకల గ్రామానికి చెందిన బేబీ ప్రత్యూష (35,917), పుంగనూరు,తేరువీధికి చెందిన బి.విజయకుమార్ (2,00,000), ఐరాల మండలం, ఐరాల గ్రామానికి చెందిన రాజారెడ్డి (1,15000),వెదురు కుప్పం మండలం పెరుమళ్ళపల్లి గ్రామానికి చెందిన రవిబాబు (2,09,945), చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 190 రామా పురానికి చెందిన దేవేంద్ర బాబు ( 51,385), తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట గ్రామానికి చెందిన జి. గిరిబాబు (6,28,372) ఉన్నారు. కష్టాలలో ఉన్న వారందరికీ అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఈ సందర్భంగా బాదిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ప్రజల కష్టాలు తెలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు లాంటి వారు చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# నేరం చేస్తే శిక్ష తప్పదు: జిల్లా.ఎస్పీ మహేష్ బి.గితే.

**గడిచిన ఆరు నెలల్లో 48 కేసుల్లో నిందితులుగా ఉన్న వారికి జైలు శిక్షలు.**
**నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పిపి లను,కోర్టు కానిస్టేబుళ్లను అభినందించి ప్రశంసా పత్రాలు,ప్రోత్సాహకాలు.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 7 (ప్రజాబలం ప్రతినిధి)**కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం,శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చుని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన పీపీలను,కోర్టు కానిస్టేబుళ్లను అభినదించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లది కీలకపాత్రని,పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయ%శీ%తో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు.ప్రధాన కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినదనియని అన్నారు.పోలీస్ ఆదికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోక్సో,హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని సూచించారు.ప్రస్తుత రోజుల్లో సాంకేతికత కీలకంగా మారిందని అన్ని కేసుల్లో సైంటిఫిక్ ఆధారాలు కచ్చితంగా జమ చేయాలన్నారు.గడిచిన ఆరు నెలల కాలంలో 48 కేసుల్లో నిదితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పీపీలు వేముల లక్ష్మీ ప్రసాద్ , శ్రీనివాస్,లక్ష్మణ్,సందీప్,సతీష్,విక్రాంత్,సి.ఐ లు,ఎస్.ఐ, సిఎంఎస్ ఎస్.ఐ లు శ్రావణ్ యాదవ్, రవీంద్రనాయుడు,పోలీస్ స్టేషన్ల కోర్టు కానిస్టేబుళ్లను అభినందించి ప్రసంశ పత్రాలు అందించారు.ముస్తాబద్ పోలీస్ స్టేషన్ కి సంబంధించిన హత్య కేసులో ముగ్గురు నిందుతులకు జీవిత ఖైదు పడటంతో కృషి చేసిన కోర్ట్ కానిస్టేబుల్ దేవేందర్ , రాజేందర్,సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
## నరసరావుపేటలో బైక్ ర్యాలీ నిర్వహించిన నాయకులు




నరసరావుపేట, కార్మిక చట్టాల రక్షణ కోసం లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈనెల తొమ్మిదిన జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం జిల్లా కేంద్రమైన నరసరావుపేట లో మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కార్మికుల బైక్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్ ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ జిల్లా కోశాధికారి డి శివకుమారి, సిలార్, మసూద్, షేక్ చిన్న అల్లా బక్షు, కిరణ్, సైదా, గూడ సామ్రాజ్యం, పిడియం నాయకులు వై. వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, బి శ్రీను, సిఐటియు నాయకులు యం. రాంబాబు, పులిగుజ్జు జాన్, ఐజాక్, దేవదానం, ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో కాంగ్రెస్ కు భారీ షాక్

స్థానిక ఎమ్మెల్యే సొంత గ్రామం కొర్విపల్లి నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ లో చేరిక

భారీ కాన్వాయ్ తో తెలంగాణ భవన్ కు కదిలిన మెదక్ జిల్లా కాంగ్రెస్ క్యాడర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీష్ రావు సమక్షంలో గులాబీ పార్టీలో చేరిక

భారీ కాన్వాయ్ ని జెండా ఊపి ప్రారంభించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి





బీఆర్ఎస్ లో చేరుతున్న మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నేతలు

మెదక్ జిల్లాలో కాంగ్రెస్ కు భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ సర్కార్ విధానాలు నచ్చక, స్థానిక ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలకు విసిగి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుంది. మాజీ ఎమ్మెల్యే, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్ లో చేరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే సొంత గ్రామం కొర్విపల్లి నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ లో చేరుతున్నారు. అందుకు సంబంధించిన భారీ కాన్వాయ్ ను పద్మాదేవేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ భవన్లో మెదక్ కాంగ్రెస్ నాయకుల

***<u>జాయినింగ్స్ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ</u>***

ఇక్కడ ఉన్నోళ్లు అందరూ తెలంగాణ ఉద్యమంలో ఉన్నవారే

మెదక్ అంటే కేసీఆర్ గారికి చాలా ఇష్టం

మెదక్ జిల్లా కలను నిజం చేసింది కేసీఆర్ గారు

నాలుగు లైన్ల రోడ్లు, డివైడర్లు, అద్భుతంగా ఉన్నాయి

సిద్దిపేట అంటే పందులు, మెదక్ అంటే గాడుదులు ఎక్కువ ఉండే అనేవాళ్ళు. ఇప్పుడు అద్భుతంగా అభివృద్ధి చెందాయి.

రామాయంపేట డిగ్రీ కాలేజి, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్

డిగ్రీ కాలేజి తెచ్చుకున్నాం.

ఘణపురం కాలువ ఆధునీకరణ చేసిండు కేసీఆర్.

చిట్ట చివరి ఆయకట్టుకు కూడా నీళ్లు అందేలా చేశాడు.

నిజం నిలకడ మీద తెలుస్తుంది అన్నట్టు కాంగ్రెస్ పాలన ప్రజలకు ఇప్పటికే అర్థమైంది.

కెసిఆర్ ఇచ్చిన ట్రాక్టర్ల డీజిల్ పోయాక అవి మూలన పడిపోయాయి

వారంలో పది రోజులు కూడా ట్రాక్టర్లు నడవడం లేదు.

బుగ్గలు వేసే వాళ్ళు లేరు.

పరిపాలన కుంటు పడింది

కేసీఆర్ గారు నాట్లకు నాట్లు మధ్య ఇస్తే, కాంగ్రెస్ ఓట్లకు ఓట్లకు మధ్య రైతు బంధు వేస్తున్నారు

కేసీఆర్ కరోనా ఉన్నా కష్టం ఉన్నా రైతు బంధు ఆపలేదు.

మెదక్ జిల్లా పరిషత్, మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురుతుంది.

ఉద్యోగస్తుల జీతాల నుంచి తల్లిదండ్రుల సంక్షేమం కోసం 10% ఇవ్వాలని సీఎం మాట్లాడినట్టు పేపర్ లో వచ్చింది.

420 హామీలు, 6 గ్యారెంటీలు అన్నావు.. అధికారంలోకి వచ్చాక మోసం చేశావు

అడ్డదారిలో అధికారంలోకి వచ్చి నయ వంచన చేశావు.

నీకేం కోత పెట్టాలి.

కాళేశ్వరం నీళ్లు మెదక్ కు కూడా వస్తాయి. మోటార్లు ఆన్ చేయాలని అడిగితే పిచ్చిగా మాట్లాడుతున్నారు.

నిజం మాట్లాడే దైర్యం లేదు. అన్ని అబద్ధాలే. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్ని అబద్ధాలే.

శ్రీశైలంలో వరద వచ్చి 36 రోజులు అయ్యింది అబద్దమా?

మోటార్లు ఆన్ చేయనిది అబద్ధమా?

65 టీఎంసీ వినియోగించకుండా ఏపీకి నీళ్ళు వదిలింది అబద్ధమా?

పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తి కృష్ణ నీళ్లు తీసుకుపోతుంటే నువ్వు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయకుండా మోసం చేయడం అబద్ధమా?

పాలన చేతకాక మోటర్లు ఆన్ చేసి నీళ్ళు ఇవ్వక అబద్దాలు అని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు

లక్ష క్యూసెక్కులు గోదావరిలో పోతున్నది నిజం కాదా.

నీళ్ళు ఆంధ్రాకు నిధులు ఢిల్లీకి అన్నట్లు ఉంది రేవంత్ పాలన

అందుకోసమే మల్ల ఈరోజు ఢిల్లీకి వెళ్ళాడు.

అంతకుమించి రేవంత్ రెడ్డి చేసిందేముంది.

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మల్ల కేసీఆర్ గారు రావాలి, బిఆర్ఎస్ రావాలి అని అంటున్నారు.

అందరం కలిసి పని చేద్దాం స్థానిక సంస్థల ఎన్నికల్లో జెండా ఎగరేద్దాం.

***<u>కేటీఆర్ మాట్లాడుతూ</u>***

మెదక్ లో ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.

రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు.

సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.

రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు ఫిరాయించాడు.

50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టుకుంటున్నాడు..

కెసిఆర్ బిచ్చమేసినట్టు ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడు నేను అధికారంలోకి వస్తే నేను రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.

అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానన్నాడు. మాటతప్పిండు

ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్నాడు. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.

ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?

ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డి ని చూసి ఛీ అనుకుంటున్నారు.

రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.

తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం న్యాయమా?

తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?

కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?

హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డాన్సులు కూడా చేశాడు.

మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.

నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా కేసులు పెట్టుడు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు కొట్టుడు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టుకోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?

ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.

తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.

లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు స్వభావం ఉంటుంది.

మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు.

పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం..

పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.

బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు అండగా ఉంటాం.

హరీష్ రావు నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదాం.

## దుకాణాలలో ఉపాధి కోల్పోయిన గుమస్తాలకు, ప్రభుత్వపరంగా దేవాలయంలో ఉపాధి కల్పించాలి. జిల్లా సిఐటియు డిమాండ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో కిరాణా షాపులలో, బట్టల షాపులలో, బెల్లం వ్యాపారం షాపులలో పనిచేస్తున్నటువంటి గుమస్తాలకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.

అభివృద్ధిలో భాగంగా వేములవాడ లో దేవాలయం నుండి బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్ల నిర్మాణంలో దుకాణాలను ప్రభుత్వపరంగా కూల్చివేయడం వల్ల దుకాణాలలో పనిచేస్తున్నటువంటి కార్మికులు, గుమస్తాలు గత 30 సంవత్సరాల నుంచి గుమస్తా ఉపాధిని నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గుమస్తాలకు ఉండబోతే స్వంత ఇల్లు, చేసుకుందామన్న వ్యవసాయ భూమి లేని నిరుపేదలు చాలామంది గుమస్తాలు ఉన్నారు. కాబట్టి దుకాణాలు కూల్చి వేయడం వల్ల గుమస్తాలు రోడ్డు మీద పడడం జరిగింది. ఇప్పుడు వాళ్ల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది కాబట్టి ప్రభుత్వం ఆలోచించి ఇప్పుడున్న పరిస్థితులలో రాజన్న ఆలయంలో తక్షణమే గుమస్తాలను గుర్తించి కాంట్రాక్టు బేసిక్ ప్రకారం వాళ్లకు ఉపాధి కల్పించాలని జిల్లా సిఐటియు పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు గురజాల శ్రీధర్, మాసం సురేష్, మరియు కార్మికులు, గుమస్తాలు సాయి, ప్రకాష్, శివ, ప్రభాకర్, అంకుష్, కనుకయ్య, కళ్యాణ్, దేవరాజ్, సాయి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో కమీషనర్ కర్ణన్ కి వినతి పత్రం ఇచ్చిన సతీష్‌గౌడ్

గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:సోమవారంనాడు ప్రజావాణి సందర్బంగా జి ఎచ్ ఎమ్ సి కమీషనర్ కర్ణన్ కి గోషామహల్ నియోజకవర్గం గంఫౌంద్రి డివిజన్ ఈసమియా బజార్ విక్టరీ ప్లే గ్రౌండ్ ఎదురుగా ముసినది ఒడ్డున ఫూత్పట్ పైన వెలిసిన వ్యాపార కట్టడాల ను తొలగించి ఆ ప్రాంతంలో ఇదివరకు వున్న బస్సు స్టాప్ ను తిరిగి నిర్మించి ప్రజలకు తగు సౌకర్యం కలిపిస్తూ రంఘామహల్ రోడ్ నుండి ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ ఉమెన్స్ కాలేజ్ వాల్ వద్ద ఏర్పాటు చేసిన ఫూత్పత్ ఐన ఎలాంటి వ్యాపారలు చేసుకొనే నిమిత్తం ఏర్పాటు చేసుకుంటున్నారు వారికీ అనుమతులు ఇవొద్దని మనవి దానివలన ట్రాఫిక్ ఇబంధులు కలిగి ప్రమాదాలు జరుగుతున్నాయి అని కమీషనర్ ని కోరినావెంటనే విజిలెన్స్ అధికారులకు తొలగించమని ఆదేశాలు యిచ్చారు వారికీ నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదములు తెలియ చేస్తున్న బద్దం సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గం దెవలప్మెంట్ ఫోరమ్ కన్వీనర్,డాక్టర్ వంజరి శ్రీనివాస్, రాధా క్రిష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, చేతనే యూత్ కాంగ్రెస్ నాయకులు, శివ సేవాదళ్ నాయకులు, హారిక, సురేష్, అనిల్, అశోక్. నరేందర్, లోహిత్, చెందు ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం ,పనులు చేపడతాం. మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి ( ప్రజా బలం) జూన్ 7 :** ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

సోమవారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలో అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణము అంచనా విలువ రూ? 55.00 లక్షల పనులను, ఎన్ హెచ్ 163 చిన్నబోయినపల్లి నుండి పెద్ద వెంకటాపూర్ వరకు ఒక కోటి 60 లక్షల నిధులతో బిటి రోడ్డు నిర్మాణం, షాపల్లి గ్రామం లో 70 లక్షల నిధులతో అంతర్గత సి సి రోడ్డు నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి శంకుస్థాపన చేశారు.



చిన్నబోయిన పల్లి నేషనల్ హైవే రోడ్డు మార్గంలో వనమహోత్సవం లో భాగంగా కలెక్టర్ తో కలసి మంత్రి మొక్కలను నాటారు.

ఈ సందర్బంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అందరు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

దహలవారిగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీర భద్రం, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

### బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.



**రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 7 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థులకు లింగయ్య స్వచ్ఛంద సంస్థ సేవలు ఆదర్శప్రాయం

### -సీఐ శశిధర్ రెడ్డి, ఎంఈఓ దత్తు ప్రసాద్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 7:**విద్యార్థుల విద్యాభివృద్ధికి దివంగత అసోసియేట్ ప్రొఫెసర్ లింగయ్య స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పట్టణ సిఐ కె. శశిధర్ రెడ్డి, మండల విద్యాధికారి దత్తు ప్రసాద్ లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఓగ్రగడ్డ ప్రభుత్వ పాఠశాలలో లింగయ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రణాళిక అబద్దాలు ముందుకు వెళుతుందని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నుండి మొదలుకొని నోటుబుక్కులు కూడా ఉచితంగా అందజేయడమే కాకుండా మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేయాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. గత మూడు దశాబ్దాల క్రితం చదివించడానికి తల్లిదండ్రులు చాలా కష్టపడేవారని కానీ ప్రస్తుతం పరిస్థితులు మారాయని పాఠ్యపుస్తకాలు నుండి మొదలుకొని మధ్యాహ్నం భోజనం వరకు ప్రభుత్వ పాఠశాలలోనే సమ కోరుతున్నాయని చెప్పారు. అంతేకాకుండా లింగయ్య లాంటి స్వచ్ఛంద సంస్థలు కూడా విద్యార్థులకు చేయూతగా విద్యాసామాగ్రిని అందజేయడం గొప్ప విషయం అన్నారు. తాము కూడా కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నామని చెప్పారు. విద్యార్థి దశలో చెడలవాట్లకు ఎవరు కూడా బానిసలు కావద్దని వాటి జోలికి వెళ్ళవద్దని చెప్పారు. మహిళా విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఫోన్ చేయాలని లేదా తల్లిదండ్రుల ద్వారా సమాచారం అందించాలని చెప్పారు. తన సోదరుని జ్ఞాపకార్థం విద్యాసామాగ్రిని అందజేస్తున్న సోదరుడు ప్రశంసనీయమని చెప్పారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందని విషయాన్ని విస్మరించవద్దని చెప్పారు. మంచి ఫలితాలు సాధించి పాఠశాల తో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్కులతో పాటు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివనీతి రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం పద్మజ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రామ్ వెంకటేశ్వర్లు, చిలుముల శ్రీనివాస్, జి. రమేష్, బీమ్ పుత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## యువజన సమితి జిల్లా అధ్యక్షునిగా అరికిల్ల భానుచందర్ నియామకం



**కరీంనగర్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూలై 7**తెలంగాణ జనసమితి యూత్ విభాగం జిల్లా అధ్యక్షులుగా జమ్మికుంట పట్టణానికి చెందిన అరికిల్ల భానుచందర్ ని నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు తెలిపారు.మొలంగూర్ గ్రామంలో జరిగిన జన సమితి జిల్లా ప్లీనరిలో జిల్లా కమిటీతో పాటు జిల్లా యువజన విభాగాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రో. కోదండరాం సారధ్యం లో రాష్ట్రంలో,జిల్లాలో నిరుద్యోగ, యువత సమస్యలపై కొట్లాడటానికి ముందుంటానని, జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు,మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,జిల్లా అధ్యక్షులు మోరే గణేష్, ,జిల్లా ఉపాధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్ లకి కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.5 లక్షల ప్రోత్సాహక చెక్కు అందజేత

జగిత్యాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల అధ్వర్యంలో నడుస్తున్న గొల్లపల్లి (మగ్గిడి) గురుకుల పాఠశాల 2024?25 విద్యా సంవత్సరంలో అంతులేని కృషి, నిబద్ధత గుణాత్మక బోధన ఫలితంగా ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ప్రభుత్వం నుండి ప్రోత్సాహకంగా అందించిన 5 లక్షల రూపాయలు చెక్కును సోమవారం రోజున రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అందజేశారు.

## జమ్మికుంట పట్టణంలోని స్మశాన వాటిక భూమిని కాపాడండి

### జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

### కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్



**కరీంనగర్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూలై 7**జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండే హిందూ స్మశాన వాటిక దారిని కబ్జా చేసిన ఎం ప్రకాష్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి అవినీతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 793/ఎ/2,793/బి గల భూమిలోని ప్రభుత్వం హిందూ స్మశాన వాటిక ను నిర్మించడం జరిగినది. ఇట్టి భూమికి దారి మెయిన్ రోడ్ నుంచి లోపలికి వెళ్లే విధంగా ఉండేదానీ ఆ యొక్క దారిని ప్రకాష్ రెడ్డి తన రాజకీయ పలుకుబడిన ఉపయోగించి కబ్జా చేశారని దీనివలన ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ దారి లేకపోవడం వల్ల మళ్లీ వేరే దారి నుండి రావడం పట్టణ ప్రజలకు చాలా దూరం అవుతుందని అన్నారు. గతంలో ఈ ప్రకాష్ రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని కబ్జా చేసి అక్కడ ఇల్లు నిర్మించారని ఈయన రాజకీయ డబ్బు పలుకుబడితో ప్రభుత్వ భూమిలను కబ్జాలు చేస్తున్నారని కావున ఆయనకు సంబంధించిన భూములపై విచారణ చేసి ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 282 జీవోను, వెంటనే రద్దు చేయాలి.

### సిఐటియు జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో జీవో ప్రతులను దగ్ధం.

### నిరసన తెలిపిన, సిఐటియు మండల కమిటీ.




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 7** సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తున్న సందర్భంలో మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం, తెలంగాణ దుకాణాల మరియు స్థాపన లా చట్టం 1988, సెక్షన్ 16,,17 లను 8 గంటల పని విధానాన్ని సవరిస్తూ 10 గంటలకు పెంచుతూ జీవో జారీచేయడాన్ని రాష్ట్ర కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని లేనట్లయితే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని, ఇంతో ,అంతో కార్మికులకు లాభం చేసే చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక మార్లు కోట్లు తీర్పించినప్పటికీ కనీస వేతనాలు అమలు చేయకుండా పర్మినెంట్ పనిలో పర్మనెంట్ కార్మికుని నియమించకుండా పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సదుపాయాలు కార్మిక వర్గానికి అందించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతూ, కొత్తగా కార్మికులను కట్టు బానిసలు చేసేందుకు వ్యాపారవేత్తలకు పెట్టుబడుదారులకు వత్తాసు పలుకుతూ, ఉన్న చట్టాలను ఉంచకుండా సవరణల పేరుతోటి పెట్టుబడుదారులకు అనుకూలంగా సవరించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి కనీస పెన్షన్ ప్రతి కార్మికుడికి 60 సంవత్సరాలు నిండిన తర్వాత తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని. అలాగే అన్ని రంగాల కార్మికులకు పిఎఫ్ ఎస్ఐ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని రానున్న కాలంలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలన్నీ కలుపుకొని ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కన్నం సదానందం, పుల్లూరి రాములు, గడ్డం శోభన్, బండ సురేష్, ఎర్రం రాజు నవీన్, నాగరాజు ,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మండల గ్రామాలలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 7**హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజుపల్లి, కనుకులగిద్ద, జూపాక, చెల్పూర్, శాలపల్లి ఇందిరానగర్, రాజపల్లి, రంగాపూర్ , రాంపూర్, సిర్సపల్లి, వెంకట్రావ్ పల్లి, పోతిరెడ్డి పేట, సింగాపూర్ గ్రామాలలో 31 మంది లబ్దిదారులకు రూ.7,88,500 విలువ గల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ప్రతీ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలున్న ప్రతీ నిరుపేదకు అండగా నిలుస్తానని అన్నారు. ఆపద వస్తే అర్ధరాత్రైనా నేనున్నానంటూ అండగా ఉంటానని అన్నారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని, దానిని ప్రతొక్కరు వినియోగించుకోవాలని అన్నారు. అనారోగ్యంతో బాధపడేవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో మాజీ %హుష% కార్పొరేషన్ చైర్మెన్ బండ శ్రీనివాస్ మాజి ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి ,%భూజూ% చైర్మెన్ కొండల్ రెడ్డి హుజురాబాద్ బి ఆర్ స్ పార్టీ మండలాధ్యక్షుడు ఐలయ్య మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు బీఆర్ఎస్ సీనియర్ నాయుకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు సంఖ్య 90 శాతం పెంచాలి

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

డెలివరీలను ప్రోత్సహించడానికి జిల్లాస్థాయి సమీక్షా సమావేశంజగిత్యాల,జూలై 07(నేటి మన దేశమ్ ప్రతినిధి)::ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు సంఖ్య 90 శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు.సోమవారంస్థానిక ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధ్యక్షతన 50 శాతం కన్నా తక్కువగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు చేయించిన ఆరోగ్య కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు, సూపర్ వైజర్ లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. గడిచిన ఏప్రిల్ , మే మరియు జూన్ మాసాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీల సంఖ్య చాలా తక్కువగా ఉందని పని తీరు మెరుగు పరుచుకోవాలని హెచ్చరించారు. వచ్చే మూడు నెలలలో డెలివరీల సంఖ్య 90% శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేయించాలని ఆదేశించారు.

# అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 07 :** జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, రవికుమార్,వెంకటేశ్వర్లు, తహశిల్దార్లు, అటవీ రేంజ్ అధికారులతో అటవీ భూముల ఆక్రమణల నిరోధంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసు,రెవెన్యూ,అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ను ఏర్పాటు చేయడం జరిగిందని,అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణ పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఆక్రమణకు పాల్పడిన వారు ఎవరైనా సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 07** :ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్,మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం గుండ్లసోమారం గ్రామానికి చెందిన జాడి తిరుపతి తమ తాతల నుండి కాస్తులో ఉన్న తమ భూమిని అటవీశాఖ వారు తమ భూమి అంటూ అడ్డుకుంటున్నారని,ఈ విషయమై విచారించి తమకు పూర్తి హక్కు కల్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.సింగాపూర్, గుత్తదారిపల్లి,ఆర్ %ు% ఆర్ కాలనీ-1 అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సమ్మయ్య తమ దరఖాస్తులో తమ కాలనీలో గోదావరి నీరు అందించాలని,మురుగు కాలువల వ్యవస్థ, కమానా బోర్డులు, అంగన్వాడీ కేంద్రం,బోర్ వెల్స్, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని,కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. చెన్నూర్ మండలం బుద్దారం అంగన్వాడీ టీచర్ తగరం సునంధ తాను పని చేస్తున్న అంగన్వాడీ కేంద్రానికి భవనం లేదని, అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కేంద్రం ద్వారా 20 మంది పిల్లలు, 4గురు తల్లులు సేవలు పొందుతున్నారని, ఈ కేంద్రానికి స్వంత భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామానికి చెందిన జి.అశోక్ తమ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతి గది,వంటశాల, ఒక తరగతికి మరమ్మత్తులకు సంబంధించిన పనులు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.లక్షెట్టిపేట మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన తోట సతవ్వ తన మామయ్య నుండి తమకు రావలసిన వాటా భూమితో పాటు తన స్వంత భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని,ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములు,సింగరేణి క్వార్టర్లు,షాపులు కబ్జాకు గురయ్యాయని, మున్సిపల్ పరిధిలోని వార్డులలో రహదారులు మూసివేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని,ఈ మేరకు బెల్లంపల్లిలో హైడ్రా తరహా కార్యాలయం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి పట్టణానికి చెందిన సింగిరెడ్డి లావణ్య రెడ్డి తాము కిరాయికి ఉంటున్నామని, తమకు సొంత ఇంటి స్థలం ఉందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామానికి చెందిన దమ్మ సూర్య తనకు వృద్ధాప్య ఫించన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా రోడ్డుపక్క ట్రాన్స్ఫార్మర్

## అధికారుల నిర్లక్ష్యం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 07 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా : ఆందోల్ నుండి సాయిబాన్ పేటకు వెళ్లే రహదారిలో విద్యుత్ శాఖ సిబ్బంది, రోడ్డు పక్కన ట్రాన్స్ఫార్మర్, ఎలాంటి సేఫ్టీ లేకుండా అమర్చారు, దీనివల్ల అటుగా వెళ్లే ప్రజలు, మేకలు, గొర్రెలు,బర్రెలకు ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది, అసలే వర్షాకాలం పశువులు,ట్రాన్స్ఫార్మర్

చుట్టూ ఉన్న గడ్డిని మేయడానికి వెళ్ళినప్పుడు, ట్రాన్స్ఫార్మర్ నుంచి ఎర్తింగ్ వచ్చి గాని లేక దానికి ఆనుకొని గాని ప్రమాదం జరిగే అవకాశం ఉంది, ఎలక్ట్రిసిటీ అధికారులు దీనిపైన చర్య తీసుకొని ట్రాన్స్ఫార్మర్,చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని, ఈ వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటాయని ప్రజలు భయపడుతు, ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు, స్పందించి ట్రాన్స్ఫార్మర్, చుట్టూ కంచె ఏర్పాటు చేసి మాకు మా పశువులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,151 దరఖాస్తులు రాక



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై - 07(ప్రజాబలం ప్రతినిధి,)**ప్రజావాణిలో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 151 దరఖాస్తులు కలెక్టర్ స్వీకరించి.. వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 48, హౌసింగ్ కు 36, డీ ఆర్ డి ఓ కు 23, డీ పీ ఓ కు 10, జిల్లా విద్యాధికారికి 8, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 5, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారికి మూడు చొప్పున, ఎస్ డీ సీ కి 2, ఎస్పీ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, ఈ ఈ ఇరిగేషన్, ఎండి సెస్, ఎల్ డి ఎం, ఈ ఈ పి ఆర్, ఈఓ ఎస్ ఆర్ ఆర్ టెంపుల్ వేములవాడ, జిల్లా పౌరసరఫరాల అధికారి, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా వైద్యాధికారి, ఈ డీ ఎస్సీ కార్పొరేషన్, ఈ డీ ఎం కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ 25 రోజుల హుండీ లెక్కింపు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని 25 రోజుల హుండీ లెక్కింపు సోమవారం రోజున నిర్వహించడం జరిగింది. ఇట్టి లెక్కింపులో రూపాయలు 1, కోటి 99 లక్షల 84 వేల 960 రూపాయలు,(1,99,84,960).

మిశ్రమ బంగారం:188 గ్రాముల 000 మిల్లీగ్రాములు.

మిశ్రమ వెండి :14 కిలోల300 గ్రాములు లభించాయి.

ఇట్టి హుండీ లెక్కింపు నందు రాజన్న ఆలయ కార్యనిర్వానాధికారి రాధాబాయి, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీఎఫ్ మరియు హోంగార్డు సిబ్బంది భద్రత ఏర్పాట్లు చూశాను.

ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వర పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు సంబరాలు






**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 7:**మాజంలో ఉన్న అనేక అసమానతలను రూపుమాపడం కోసం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జీడి సారంగం మాదిగ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం, వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మార్పీఎస్ జెండాను సీనియర్ నాయకుడు నల్లాల చలపతి మాదిగ ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం జీడి సారంగం మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని ఆ పోరాటాల ఫలితమే నేడు సమాజంలో మాదిగ జాతికి గౌరవం దక్కిందన్నారు. సమాజంలో ఉన్న పేదల కోసం ఆరోగ్యశ్రీ పథకం కోసం వితంతువుల వికలాంగుల పింఛన్లు పెంపుదల కోసం రేషన్ కోట పెంపుదల కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత ఎమ్మార్పీస్ ఉద్యమానికి మందకృష్ణ మాదిగకె మాత్రమే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చిలుముల రాజు మాదిగ, సీనియర్ నాయకులు తుంగపిండి శంకర్ మాదిగ, కంబాల రాజనర్సు మాదిగ, వాసాల శంకర్ మాదిగ, దాసరి రాజనర్సు మాదిగ, సంగి సంతోష్ మాదిగ, ఉప్పులేటి నరేష్ మాదిగ, ఆసం కొమురయ్య మాదిగ, నంది పాట రవి మాదిగ, విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రామ్ శ్రీనివాస్ మాదిగ, ఆసంపల్లి మల్లేష్ మాదిగ, రత్నం మొగిలి మాదిగ, కలువల శ్రీనివాస్ మాదిగ, మల్లేష్ మాదిగ, కొమురయ్య మాదిగ, వేల్పుల రవి మాదిగ, కాంపెల్లి కుమార్ మాదిగ, కాంపెల్లి రవి మాదిగ, మొగిలి మాదిగ, సది మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పట్లూర్ హాస్టల్, ను ఆకస్మికంగా తనిఖీ

## మర్పల్లి ఎంపీడీవో రాజమల్లయ్య



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 2(ప్రజాబలం)**వికారాబాద్ జిల్లా:వికారాబాద్/మర్పల్లి మండలంలోని పట్లూర్ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని మర్పల్లి మండల అభివృద్ధి అధికారి రాజ మల్లయ్య వసతి గృహ సంక్షేమ అధికారి తుల్జారామ్ గౌడ్ కు ఆదేశించారు సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలల వసతి గృహాన్ని ఆకస్మితంగా తనిఖీ చేశారు,వసతి గృహంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ఆయన అన్నారు.

# దండోరా ఉద్యమం భారతీయ చరిత్రలో చారిత్రాత్మకం

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

## డప్పోల్ల రమేష్, ప్రముఖ కవి, రచయిత



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 2(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:జహీరాబాద్/ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు,అబ్రహం మాదిగ సమన్వయంతో,ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో స్థానిక రాభసా గృహం నందు ఏర్పాటు చేసిన వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రముఖ కవి, రచయిత డప్పోల్ల రమేష్,జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావ్,ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం,మాట్లాడుతూ భారతీయ సామాజిక ఉద్యమాల చరిత్రలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం చారిత్రాత్మకమైనదనీ, సామాజిక విప్లవాల సూర్యుడుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ యుగ పురుషుడుగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు,సామాజిక న్యాయం పునాదిగా ముప్పై ఏళ్ల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని అన్నారు,మాదిగ జాతికి ఆత్మ గౌరవ ప్రతీకగా భారతీయ సమాజంలో నిలిచిపోయారని కొనియాడారు,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో సైతం ఉద్యమం నడిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మాత్రమే దక్కిందని అన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించిన ఘనత ఒక్క ఎమ్మార్పీఎస్ దేనని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిరక్షణ ఉద్యమం చేసి చట్టాన్ని కాపాడిందన్నారు. ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బు పిల్లల ఉద్యమం చేసి దేశవ్యాప్త ఆరోగ్యశ్రీ పథకం రావడానికి స్ఫూర్తి నిచ్చిందని అన్నారు. వృద్ధులు వికలాంగులు వితంతువులు పెన్షన్లు పెరగడానికి ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమ ఫలితం అన్నారు. ఆకలి కేకల ఉద్యమ యాత్రతో రేషన్ బియ్యం పెంపు జరిగిందన్నారు. అమరవీరుల తల్లుల కడుపుకోత ఉద్యమంతో అమరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేసిందని అన్నారు. ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు నిరంతరం చేసి సమాజంలోని అన్ని వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్ నిలిచిందని అన్నారు. వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారుఎమ్మార్పీఎస్ ఆవిర్భావం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం ఒకే రోజు కావడంతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు,కాంగ్రెస్, బీజేపీ,బిఆర్ఎస్, సిపిఐ, యంఐయం, డిఎస్పి పార్టీ నాయకులకు సన్మానీచడం జరిగింది.నరేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువత జిల్లా అధ్యక్షులు,రాందాస్ మాజీ జడ్పీటీసీ, నర్సి%శీ%ములు సుధీర్ బండారి, అత్తర్ అహ్మద్,జ్యోతి పండాల మహిళా మోర్చా జిల్లా నాయకురాలు,ప్రేమ్ దాస్ జాషువా స్టడీ ఫారం,మహేందర్ డి ఎస్ పి జిల్లా అధ్యక్షులు, వరాల్ అరుంధతి సంగం, జైరాజ్, సుధాకర్, శివకుమార్, స్వామిదాస్, యిర్మీయా, ప్రకాష్,దేవదాస్ గుంజెటి, మోజెస్, నవీన్ మాదిగ జర్నలిస్ట్ ఫారం జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సి%శీ%ములు రాయికోటి, ఇజ్రాయెల్ బాబీ, అజయ్, తుల్జారాం,కవేలి కృష్ణ, సుందర్, అనిల్, సుకుమార్, ప్రశాంత్, మధు, సురేష్, జైరాజ్ మాదిగ ,నిర్మల్, టీంకు, మైకేల్, పద్మారావు,సుదీష్, దయానంద్,ప్రభాకర్, శివప్ప, బండి మోహన్, ప్రతాప్,శంకర్,లావన్, సందీప్, జాన్సన్,మనోజ్, పవన్, సుదర్శన్,మోహన్, పుటరాజ్ తదితరులు పాల్గొన్నారు

# వృధాగా డ్వాక్రా భవనాలు

# వాటిని పట్టించుకునే నాధుడే లేడు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 7 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల కేంద్రంలోని, తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న( డ్వాక్రా,) స్వతంత్ర చైతన్య మహిళా సంఘం భవనాలు వృధాగా మారాయి, కనీస నిర్వహణ కరువై శిథిలావస్థకు చేరాయి, రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం, మహిళలకు అండగా ఉంటామని చెబుతూ, మహిళా సంఘ భవనాలను పట్టించుకోకుండా వదిలేయడంతో భవనం శిథిలావస్థకు చేరి, తలుపులు కిటికీలు పూర్తిగా పాడైపోయాయి, భవనానికి ఆనుకొని పిచ్చి మొక్కలు లేవడంతో, భవనం యొక్క పునాదులు దెబ్బతింటున్నాయి, పశువుల సంచారంతో ఫ్లోరింగ్ పూర్తిగా ధ్వంసమైంది, మహిళా సంఘాల అభివృద్ధిలో భాగం కావాల్సిన ఈ భవనాలను, పట్టించుకునే నాధుడే లేడు, ఈ భవనాలను బాగు చేస్తే, మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేందుకు, తమ సమస్యలు చర్చించుకునేందుకు, వేదికగా మారే అవకాశం ఉంటుంది, అధికారులు స్పందించి, మరమతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు....

# ఎం జె పి.డిగ్రీ కళాశాల స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ

# 11 వరకు పొడిగింపు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జులై 07 :** మహాత్మ జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల(పురుషులు)మంచిర్యాల 2025-2026 విద్యా సంవత్సరానికి మంచిర్యాల లో గల మహాత్మ జ్యోతిబాపూలే (పురుషుల) గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ అర్హత పొందిన విద్యార్థులు ఈ నెల 11 వ తేదీ వరకు లక్షెట్టిపేట లోని మహాత్మా జ్యోతి బాపూలే కాలేజ్ లో అప్లై చేసుకోగలరు.వివిధ కోర్సులలో ఉన్న ఖాళీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్.సి.ఓ.సేరు శ్రీధర్,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.బట్టు విజయ్ కుమార్ ప్రకటనలో తెలిపారు.విద్యార్థులకు ఉచిత భోజనం వసతితో పాటు యూనిఫామ్,టెక్స్ట బుక్,నోట్ పుస్తకాలు,షూస్,ట్రాక్ షూట్, బెడ్ షీట్స్ అందజేస్తామని తెలిపారు.మరింత సమాచారం కోసం,9603705803, 9505520097 నెంబర్ల కు సంప్రదించాలన్నారు .

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూలై 7:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టరు (102) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు రాధికగుప్తా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దండోరా ఉద్యమం భారతీయ చరిత్రలో చారిత్రాత్మకం

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

## డప్పోల్ల రమేష్, ప్రముఖ కవి, రచయిత



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 07(ప్రజాబలం)**

సంగారెడ్డి జిల్లా:జహీరాబాద్/ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు,అబ్రహం మాదిగ సమన్వయంతో,ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో స్థానిక రాభసా గృహం నందు ఏర్పాటు చేసిన వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రముఖ కవి, రచయిత డప్పోల్ల రమేష్,జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావ్,ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం,మాట్లాడుతూ భారతీయ సామాజిక ఉద్యమాల చరిత్రలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం చారిత్రాత్మకమైనదనీ, సామాజిక విప్లవాల సూర్యుడుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ యుగ పురుషుడుగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు,సామాజిక న్యాయం పునాదిగా ముప్పై ఏళ్ల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారని అన్నారు,మాదిగ జాతికి ఆత్మ గౌరవ ప్రతీకగా భారతీయ సమాజంలో నిలిచిపోయారని కొనియాడారు,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో సైతం ఉద్యమం నడిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మాత్రమే దక్కిందని అన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించిన ఘనత ఒక్క ఎమ్మార్పీఎస్ దేనని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిరక్షణ ఉద్యమం చేసి చట్టాన్ని కాపాడిందన్నారు. ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బు పిల్లల ఉద్యమం చేసి దేశవ్యాప్త ఆరోగ్యశ్రీ పథకం రావడానికి స్ఫూర్తి నిచ్చిందని అన్నారు. వృద్ధులు వికలాంగులు వితంతువులు పెన్షన్లు పెరగడానికి ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమ ఫలితం అన్నారు. ఆకలి కేకల ఉద్యమ యాత్రతో రేషన్ బియ్యం పెంపు జరిగిందన్నారు. అమరవీరుల తల్లుల కడుపుకోత ఉద్యమంతో అమరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేసిందని అన్నారు. ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు నిరంతరం చేసి సమాజంలోని అన్ని వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్ నిలిచిందని అన్నారు. వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారుఎమ్మార్పీఎస్ ఆవిర్భావం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం ఒకే రోజు కావడంతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు,కాంగ్రెస్, బీజేపీ,బిఆర్ఎస్, సిపిఐ, యంఐయం, డిఎస్పి పార్టీ నాయకులకు సన్మానీచడం జరిగింది.నరేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువత జిల్లా అధ్యక్షులు,రాందాస్ మాజీ జడ్పీటీసీ, నర్సి%శీ%ములు సుధీర్ బండారి, అత్తర్ అహ్మద్,జ్యోతి పండాల మహిళా మోర్చా జిల్లా నాయకురాలు,ప్రేమ్ దాస్ జాషువా స్టడీ ఫారం,మహేందర్ డి ఎస్ పి జిల్లా అధ్యక్షులు, వరాల్ అరుంధతి సంగం, జైరాజ్, సుధాకర్, శివకుమార్, స్వామిదాస్, యిర్మీయా, ప్రకాష్,దేవదాస్ గుంజెటి, మోజెస్, నవీన్ మాదిగ జర్నలిస్ట్ ఫారం జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సి%శీ%ములు రాయికోటి, ఇజ్రాయెల్ బాబీ, అజయ్, తుల్జారాం,కవేలి కృష్ణ, సుందర్, అనిల్, సుకుమార్, ప్రశాంత్, మధు, సురేష్, జైరాజ్ మాదిగ ,నిర్మల్, టీంకు, మైకేల్, పద్మారావు,సుదీష్, దయానంద్,ప్రభాకర్, శివప్ప, బండి మోహన్, ప్రతాప్,శంకర్,లావన్, సందీప్, జాన్సన్,మనోజ్, పవన్, సుదర్శన్,మోహన్, పుటరాజ్ తదితరులు పాల్గొన్నారు

## బడుగు, బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు, మైనార్టీ పేద ప్రజలకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోజున వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ చౌక్ ( చెక్కపల్లి బస్టాండ్ ) వద్ద ఎమ్మార్పీఎస్ వేములవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైనడు. ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశాడు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ జరగాలని 31 సంవత్సరాలుగా పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన మరుక్షణమే భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వర్గీకరణ అమలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ పేద వర్గాల చిరకాల సమస్యలను తీర్చడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్, రూరల్ మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు

**విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నాం.**

**లక్ష ఐదు కోట్ల రూపాయలతో రైతులకు సంక్షేమ ఫలాలు.**

**కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం.**

**జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే రైతులకు నష్ట పరిహారం.**

**పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.**

**ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు.**

**గిరిజన ప్రాంతంలో నకిలీ పదం వినిపిస్తే సహించేది లేదు.**

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జులై 7 :** నకిలీ విత్తనాలతో రైతులు మోసపో వద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ

చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు

తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను

పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతం లోని పాలకులు రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ రాజ్యం ద్వారా రైతులకు అన్ని సంక్షేమ ఫలాలను అందజేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు సహకరించకపోయిన అప్పులు తీర్చుతూనే నూతన పథకాలను. ప్రవేశపెడుతున్నామని, జిల్లాలో పామాయిల్ పంట సాగు చేయడమే కాకుండా హార్టికల్చర్, సెరికల్చర్ ద్వారా రైతులకు ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన పక్షంలో బిల్లులు తప్పనిసరిగా పొందాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ

ఐదు నెలల పోరాట ఫలితంగా నేడు రైతులు ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్ట పరిహారం పొందుతున్నారని, ఇది చరిత్రలోనే నిలిచిపోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పలుసార్లు సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలను ఒప్పించడంలో విజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో లారీల సమస్య అధికమైందని సమస్య పరిష్కారం కోసం జిల్లా పోలీసు యంత్రాంగం తో చర్చించడం జరిగిందని, అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలువురు మోసానికి గురి చేస్తారని తెలిపారు. దళారీ వ్యవస్థ రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని పిలుపు నిచ్చారు. 2019 సంవత్సరంలో రైతులు 2 వేల ఎకరాల మిర్చి పంట కోల్పోగా గత పాలకులు ఏ మాత్రం పట్టించుకోకుండా నేడు తాము చేస్తున్న పని తనాన్ని జీర్ణించుకోని కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను రైతులను ఎవరు మోసం చేసిన నష్టపరిహారం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇది రైతులు సాధించిన విజయం అని, ఐదారు నెలలుగా ఈ సమస్య పై పోరాట ఫలితం అని అన్నారు. మల్టీనేషనల్ కంపెనీలతో ఫైట్ చేసి నష్టపరిహారం చెల్లించేలా చూశాం అన్నారు.

చాలా కష్టపడి పనిచేశారని కలెక్టర్ దివాకర టి.ఎస్.ని అభినందిచారు.ఐదారు కంపెనీల వారందరిని ఒప్పించి నష్టపరిహారం చెల్లించేలా చేశామని, సీడ్ రైతులు కంపెనీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమతులు

ఉన్న కంపెనీలతోనే ఒప్పందాలు చేసుకుని కలిసి పనిచేయాలని అన్నారు. నష్టపోయి ఏ ఒక్క రైతు సూసైడ్ చేసుకోవద్దనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక స్కీమ్ లు తెస్తుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, భరోసా, సన్నాలకు బోనస్ లాంటివి తెచ్చిందని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దనీ రైతులని మోసం చేసి ఆర్గనైజర్లు బాగా సంపాదించుకున్నారని తెలిపారు. రైతులను మోసం చేసే ఆర్గనైజర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని అన్నారు. ఆర్గనైజర్లు రైతులకు డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు రాసుకున్నారని, అలాంటి దందాలు ఇక మానుకోండి లేదంటే బాగోదనీ హెచ్చరించారు.

ఇది ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం, మంత్రి తుమ్మలకు ఈ ప్రాంతం పై పూర్తి అవగాహన ఉందని,

ఇక్కడ ఆయన చాలా అభివృద్ధి పనులు చేశారనీ కొనియాడారు. ట్రైబల్ ఎమ్మెల్యేలంతా సీఎం ను కలిసి మా ప్రాంతంలో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరితే అదనంగా మంజూరు చేశారని అన్నారు

ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయం, రైతు సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ విత్తనం పై రైతుకు హక్కు ఉంటుందని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న వెన్నుముక లాంటి వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం అదనంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పలు మండలాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి నిపుణుల కమిటీ నియమించి దేశంలోనే మొదటిసారిగా నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, విత్తనాలకు బండగారం తెలంగాణ రాష్ట్రమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు మరికాంతి భవాణి, రాములు నాయక్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కె.వి. నర్సింహా రెడ్డి,

మాజి ఎంఎల్సి బాల సాని లక్ష్మీనారాయణ,

ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**పని గంటలను పెంచే రాష్ట్ర ప్రభుత్వ జీవో 282ను వెంటనే రద్దు చేయాలి**

**సమ్మెకు మద్దత్తుగా గ్రామాలలో నిరసన కార్యక్రమాలు**

**సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 07(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/జులై 9న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దత్తు తెలియ చేస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు.నేడు సంగారెడ్డి కేకే భవన్ లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని తప్పుబట్టారు. స్వాతంత్రం పూర్వం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించిన హక్కులను బిజెపి ప్రభుత్వం హరిస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీల దోపిడీకి కోసం పని గంటలను పెంచుతుందని విమర్శించారు.ఇప్పటికే బీజేపీ గుజరాత్ లో 12 గంటల పని దినం అమలు చేసిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో సైతం 282 జీవో తీసుకొచ్చి పనిగంటలను ఎనిమిది నుంచి 10గంటలకు పెంచింది అన్నారు.పని గంటల పెంపు జి ఓ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల కు కనీస వేతనం 26 వేలు చేయాలని, నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదని దోచిపెడుతున్నారని విమర్శించారు. నిరుద్యోగం, పేదరికం, అధిక ధరలతో ప్రజలు కనీసం ఏమీ కొనలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు.రైతులు గిట్టుబాటు ధరలు కల్పించాలని దేశం కోసం జరుగుతున్న జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో రైతులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.గ్రామాలలో జరుగు నిరసన కార్యక్రమం లో రైతులు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో రైతు సంగం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించారు.

ఆలయ ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఫోటో కాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎన్. రాజేందర్, గొట్టం గిరి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన రాష్ట్ర అబ్జర్వర్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల సంఖ్యను పెంచడానికి మరియు విద్యార్థులను డ్రాప్స్ అవుట్స్ తగ్గించడానికి అకాడమిక్ మానిటర్ చేయడానికి ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య వివిధ అబ్జర్వర్లను నియమించగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అబ్జర్వర్ గా నియమించబడిన వి. రమణ రావు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. దీనిలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో మరియు వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులతో సమావేశ నిర్వహించి అన్ని కళాశాలలో విద్యార్థుల సంఖ్యను తెలుసుకుంటూ, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరలో అడ్మిషన్లు పెరిగే విధంగా మరియు డ్రాప్ ఔట్స్ తగ్గించే విధంగా సూచనలను, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి వై. శ్రీనివాస్, వేములవాడ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. శరత్ కుమార్, ఇల్లంతకుంట ప్రిన్సిపాల్ దేవరాజు, సిరిసిల్ల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వనజ కుమారి, కోనరావుపేట ప్రిన్సిపాల్ కేదారేశ్వర మరియు ముస్తాబాద్, గంభీరావుపేట, చందుర్తి, రుద్రంగి ఇన్చార్జి ప్రిన్సిపల్ మరియు కళాశాల అధ్యాపకులు శేఖర్, జలపతి, మహేందర్, రవీందర్, జయ భరత్ రెడ్డి, గోపి, సంతోష్, నరసింహమూర్తి, వెంకటేశ్వర్లు, అంజయ్య, మహేందర్ రెడ్డి, అశోక్, లత. మంగమ్మ, అరుణ, స్వప్న, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే.

## హనుమాజీపేట లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గత మూడు దశాబ్దాలకు పైగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ పోరాట సమితి ఏర్పాటు చేసి ఎన్నో అడ్డంకులను, ఎన్నో అవమానాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల జీవితాల్లో ప్రభుత్వాలతో కొట్లాడి ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కె దక్కుతుందని గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు కొనియాడారు. సోమవారం రోజు జరిగిన ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని హనుమాజీపేట గ్రామ బస్టాండ్ కూడలిలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆవునూరు లచ్చయ్య, పసుల అంజిబాబు, సందెల నరేష్, పసుల లక్ష్మీరాజ్యం, అవునురి శంకరయ్య, ఆరెల్లి భూమయ్య, ఆవునూరు స్వామి, గొర్రె మైసయ్య, దేవయ్య, అనిల్, రాజయ్య, శంకరయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారులపై వేధింపులు మానుకోవాలి

**కేసులకు భయపడి స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకోవద్దు**

**బంగారం వృత్తి చేసుకునే వారికి సర్కారు రుణాలు ఇవ్వాలి**

**కార్పొరేట్ సంస్థలతో పోటీ పడేలా విశ్వకర్మలకు చేయూతనివ్వాలి**

**ఇటీవల కాలంలో వరుసగా జరుగుతోన్న స్వర్ణకారుల ఆత్మహత్యలు కలిచి వేస్తున్నాయి**

**విశ్వకర్మ వృత్తుల వారు యావత్ దేశానికే ఊపిరి పోస్తున్నవారు**



కార్పొరేట్ సంస్థల ప్రవేశంతో ఆయా వృత్తులకు ఆదరణ తగ్గిపోయింది.. క్రమేణ వృత్తి పని చేస్తున్న వారికి ఉపాధి లేకుండా పోతుంది.. వారి జీవనం నడవడమే ఇబ్బందికరంగా మారింది

మన దేశంలో బంగారానికి ఎంతో ప్రాధాన్యత ఉంది.. నగలను ఎంతో పవిత్రగా చూస్తారు.. కేవలం స్వర్ణకారులే కాకుండా ఇతర కులాల వారు కూడా ఈ వృత్తిని ఉపాధిగా మార్చుకున్నారు మహిళగా మెట్టెలు, మంగళసూత్రాలు చేయించాలంటే స్వర్ణకారుడి దగ్గరికి వెళ్తామే తప్ప పెద్ద పెద్ద షాపులకు వెళ్లం.. భారతీయులు పవిత్రంగా భావించే బంగారు, వెండి ఆభరణాలు తయారు చేసే స్వర్ణకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది

దొంగ బంగారం కొన్నారని పోలీసులు స్వర్ణకారులపై కేసులు పెట్టి వేధిస్తున్నారు.. ఆ బంగారం అమ్మిన దొంగలను మాత్రం పట్టుకోలేకపోతున్నారు

పోలీసుల వేధింపులు తట్టుకోలేక కొందరు స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్యలు పరిష్కారం కాదు

నేను నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో స్వర్ణకారులను పోలీసులు ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకున్నా.. స్వర్ణకారులను వేధింపులకు గురి చేస్తున్న 411 చట్టానికి సవరణలు చేయాలని డిమాండ్ చేస్తున్నతెలంగాణతో పాటు ఏపీలోనూ 411 చట్టం కింద కేసులు పెట్టి స్వర్ణకారులను వేధిస్తున్నారు.. ఎమ్మెల్సీగా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా, బీసీల కోసం ఉద్యమిస్తున్న నాయకురాలిగా ఈ చట్టం సవరణ కోసం పోరాడుతా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చినట్టుగా స్వర్ణకారులతో పాటు అన్ని చేతివృత్తిదారులను ఆదుకునే చర్యలు చేపట్టాలి.. అప్పుడే వారు కార్పొరేట్ సంస్థలతో దీటుగా నిలబడగలుగుతారు

కొందరు పోలీసుల పేరు చెప్పి స్వర్ణకారులను వేధింపులకు గురి చేస్తున్నారు.. అలాంటి నకిలీ పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి.. లేదా మీ సమీపంలోని నాయకులను ఆశ్రయించండి తప్ప ఆత్మహత్యలు పరిష్కారం కాదు.. మీరు బతికి ఉంటేనే ఏదైనా సాధించగలమనేది గుర్తించాలి.. బిడ్డలకు మంచి భవిష్యత్ ఇవ్వగలమని గుర్తించండి.. సోదరిగా మీమ్మల్ని కోరుతున్న ఆత్మహత్యలు చేసుకోవద్దు

# ఉత్తమ్ కుమార్ రెడ్డి తీరు బోడిగుండుకు మోకాలికి ముడి పెట్టినట్లు ఉంది.

## మాజీ మంత్రి , ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

మోటార్లు ఆన్ చేసి పొలాలకు నీళ్లు ఇవ్వాలని మేం అడిగితే, కుంగిన బ్యారేజ్ నుంచి ఎత్తిపోయాలా అని ప్రశ్నిస్తున్నారు.

కుంగింది బ్యారేజి కాదు, మీ బ్రెయిన్ ఉత్తం గారు.

మేడిగడ్డలో ఒక్క పియర్ కుంగితే, మీ బ్రెయిన్ మాత్రం మొత్తం కుంగినట్లుంది.

అసలు బ్యారేజీకి, మోటార్లు ఆన్ చేయడానికి ఏమైనా సంబంధం ఉందా ఉత్తం గారు.

నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి అజ్ఞానాన్ని బయట పెట్టుకుంటున్నారు.

కన్నెపల్లి పంప్ హౌజ్ మినిమం డ్రా లెవల్ 93.5 మీటర్లు అయితే 96 మీటర్ల ఎత్తున నీళ్లు ప్రవహిస్తున్నాయి.. కన్నెపల్లి పంపు హౌస్ మోటార్లు ఆన్ చేసి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశాం.

అది చేయకుండా మళ్ళీ అవే బురద రాజకీయాలు మాట్లాడుతున్నారు.

గోదావరి నీళ్లను రైతుల పొలాలకు మళ్లించాలని మేము అడుగుతుంటే, సాకులు చెబుతూ నీళ్లు కిందకు వదులుతున్నారు.

283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిన రికార్డు ఎలా సాధ్యం అయ్యింది ఉత్తం గారు?

మీ 19 నెలల పాలనలో ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెక్ డాం నిర్మించారా? ఒక్క చెరువు పూడిక తీశారా? కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చారా?

కాళేశ్వరం ప్రాజెక్టు లింక్ సిస్టమ్ వల్లనే రిజర్వాయర్లు నిండాయి, చెక్ డ్యాంలు చెక్ డ్యాంలు మత్తళ్లు దుంకాయి, చెరువులు నిండుకుండలా మారాయి, భూగర్భ జిల్లాలు పెరిగాయి, పొలాలకు నీళ్ళు అందాయి.

బిఆర్ఎస్ సాధించిన ఘనతను, కాంగ్రెస్ ఘనతగా చెప్పుకుంటూ తిరగటం తప్ప మీరు చేసింది ఏముంది?

కల్వకుర్తి విషయంలో మీరు ఇచ్చిన ప్రెస్ నోట్ లోనే మీకు సమాధానం ఉంది.

నీటి నిల్వల ఆధారంగా ఒక్కో ఏడాది ఒక్కో తేదీన లిఫ్టులు ఆన్ చేస్తుంటారు.

మే 30న శ్రీశైలానికి వరద వస్తే ఇప్పటివరకు కల్వకుర్తి మోటార్లు ఎందుకు ఆన్ చేయలేదు.

వరద రూపంలో నీళ్లు కిందకు తరలి వెళ్తుంటే జులై, ఆగస్టు అంటూ ముహూర్తాల కోసం ఎందుకు చూస్తున్నారు?

రైతు సంక్షేమం పట్ల మీకున్న చిత్తశుద్ధి ఇదేనా?

మొద్దు నిద్ర వీడి, కెసిఆర్ డిమాండ్ చేసినట్లు మోటార్లు ఆన్ చేయండి.. పంట పొలాలకు నీళ్ళు ఇవ్వండి.

లేదంటే మీ నిర్లక్ష్యం వల్ల వచ్చే కృత్రిమ కరువుకు మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది.

# రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** బిచ్కుంద నుండి డోంగ్లి వరకు 13.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



## వేములవాడ ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలం.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** డి పి ఈ ఓ ఆదేశాల మేరకు వేములవాడ ఎక్సైజ్ స్టేషన్లో 08-07-2025 మంగళవారం రోజున వాహనాల వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేసులలో పట్టుబడిన 07 ద్విచక్ర వాహనాలను మంగళవారం ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్లో వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ తెలిపారు. వేలంపాటలో పాల్గొనవలసిన వారు వాహన రుసుముపై 50 శాతం ఈ ఎండి కట్టాలని తెలిపారు.

# వేములవాడలో పర్మిషన్లు లేని శ్రీ చైతన్య పాఠశాలలను మూసివేయాలి.

## భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో అనుమతుల్లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను అలాగే ఇల్లంతకుంట లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలను ఈ రెండింటిని మూసివేయాలని జిల్లా కలెక్టర్ కు భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పుట్టగొడుగుల్లా కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నాయని ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీ చైతన్య పాఠశాల ఏర్పాటు చేసి వేల రూపాయలకు పుస్తకాలను అమ్ముకుంటూ, అధిక ఫీజులు వసూలు చేస్తూ, పిల్లల తల్లిదండ్రులను మోసం చేస్తున్న, అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. గత నెల రోజులుగా స్థానిక డీఈవో, ఎంఈఓ కి వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోవడంలేదని అందుకే అధికారుల నిర్లక్ష్యం మరియు అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాలపై స్థానిక కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా అర్హత లేనటువంటి టీచర్లను పెడుతూ, ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సు అంటూ తల్లిదండ్రులను మోసం చేస్తూ వేల రూపాయలు ముందస్తు ఫీజులు వసూలు చేసుకుని తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. కావున ఇష్ట రాజ్యాంగ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థ వ్యవహరిస్తున్న తీరును పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. వెంటనే రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ స్పందించి అనుమతులు లేకుండా నడుస్తున్న వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల మరియు ఇల్లంతకుంట మండలంలోని శ్రీ చైతన్య పాఠశాలలను మూసివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయా పాఠశాలల ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, భీమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, నాయకులు సుధీర్, సంతోష్, వినయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంకెపల్లి జహ్నవి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంగా బార్ అసోసియేషన్ ఘన సన్మానం.

## ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ అనిల్ జాదవ్.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది సంకేపల్లి జాహ్నవి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంగా ఆమెకు వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ అనిల్ జాదవ్ హాజరై జాహ్నవిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ బార్ అసోసియేషన్కు చెందిన న్యాయవాదిని జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం గర్వకారణమని, ఇది ఇతర జూనియర్ న్యాయవాదులకు ప్రేరణ నివ్వాలని అభిప్రాయపడ్డారు. న్యాయవాదులు ఎలాంటి సందేహాలు, సలహాలు అవసరమైన స్వేచ్ఛగా న్యాయమూర్తులను సంప్రదించవచ్చని తెలిపారు.

అలాగే జాహ్నవిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది న్యాయవాదులు పి పి ( ప్రాసిక్యూటింగ్ ఆఫీసర్ ), జడ్జి వంటి హోదాలోకి ఎదగాలని ఆకాంక్షించారు. జాహ్నవి శ్రమకు ఫలితంగా వచ్చిన విజయమని, అందరికీ ఇది ఉత్తేజాన్ని ఇచ్చే సంఘటనా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి, ఉపాధ్యక్షులు జనార్ధన్, కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కనికరపు శ్రీనివాస్, కిషోర్ రావు, పురుషోత్తం, ఇతర న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటిన బి ఆర్ ఎస్ శ్రేణులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ తొలి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రారంభించిన హరితహారం కార్యక్రమం చేపట్టి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేములవాడ నియోజకవర్గ హరితసేన కమల్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన బి ఆర్ ఎస్ నాయకులు.

ఈ సందర్భంగా వేములవాడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నిమ్మ శెట్టి విజయ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాట్లాడుతూ హరితహారం 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని హరితహారం గుర్తుగా వేములవాడ పట్టణ బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం కెసిఆర్ పల్లెలు, పట్టణాలు అని తేడా లేకుండా రాష్ట్రమంతటా కోట్ల మొక్కలు నాటి తెలంగాణ అంతట పచ్చదనాన్ని తీసుకువచ్చారు. మొక్కలు నాటితేనే సరైన సమయంలో వర్షాలు కురుస్తాయి మరియు భావితరాలకు కూడా మంచి ఆక్సిజన్ అందించవచ్చు అని వారు తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటివరకు ఎక్కడ కూడా మొక్కలు నాటలేదు నర్సరీలో ఎక్కడి మొక్కలు అక్కడే ఉన్నాయి అందుకే మేము గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ఎక్కడ చిన్న మంచి కార్యక్రమం జరిగిన అందులో పాల్గొని వారితో కలిసి హరితసేన టీం వారు మొక్కలు నాటడం జరుగుతుంది. ఇది మంచి పరిణామం ఇలాగే మేము కూడా ఏదైనా సందర్భంలో కానీ మా వంతుగా హరితహారం గుర్తు చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి కేసీఆర్ కు కానుకగా అందిస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కందుల క్రాంతి కుమార్, వాసాల శ్రీనివాస్, సిరిగిరి చందు, గోపి గణేష్, బియ్యాల ప్రమోద్, మరియు గ్రీన్ హరితసేన జిల్లా ఇన్చార్జి కమల్ గౌడ్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి నీరటి కుమార్, టౌన్ ఇంచార్జ్ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన చల్మెడ.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త గంగ రాజంకు గుండెకు సంబంధించిన ఆపరేషన్ కాగా ఆయనను, వేములవాడ అర్బన్ మండలం చింతల్టానా గ్రామానికి చెందిన చుక్కల అంజవ్వ అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా అడ్మిట్ కాగా వారి ఇరువురిని వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వారి ఇరువురికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చల్మెడ సూచించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com